
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

కరీంనగర్

గురువారం ○ 17-8-2017

అసౌకర్యాల చదువులు

- విద్యకు.. నిద్రకు అవే గదులు
- బెంచీలు, పడకలు కరువు
- గంగాధర బీసీ బాలికల గురుకులంలో కనీస వసతులు కరువు

- గంగాధర

20లో



వరండాలో కూర్చొని చదువుకుంటున్న విద్యార్థులు

అభివృద్ధి.. ఆర్థికభారం..



కరీంనగర్ స్మార్ట్‌సిటీ ఛాలెంజ్‌లో ఎంపికైంది.. త్వరలో శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పడనుంది.. స్వచ్ఛ కరీంనగర్‌తో నగరం మెరిసిపోనుంది.. ఇలా అభివృద్ధిఫలాలు అందడంతోపాటు ప్రజలపై ఆర్థిక భారం కూడా పడనుంది.. స్వచ్ఛ కరీంనగర్‌లో భాగంగా చెత్త సేకరణను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి నగరవాసుల నుంచి యూజర్ చార్జీలు వసూలు చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి కానున్నాయి.. ఈ యూజీడీని వినియోగించినందుకు చార్జీలు చెల్లించాల్సిందే.. డిసెంబర్‌లోగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వనున్నారు.. తర్వాత నల్లాలకు మీటర్లు బిగించి నిరంతరం నీటి సరఫరా చేస్తారు.. నీటిని పొదుపుగా వాడుకుంటే సరే.. కాని ఎక్కువగా వాడితే బిల్లుల మోత మోగుతుంది.. సుడా ఏర్పాటుతో ఖాళీ స్థలాల పన్ను చెల్లించాల్సి ఉంటుంది.. ఇలా పలు రకాల పన్నుల భారం నగరవాసులపై పడే అవకాశం ఉంది..

-కరీంనగర్ టౌన్ 6లో

- నగరవాసులపై యూజర్ చార్జీల మోత
- పెరగనున్న పన్నులు



జమ్మికుంటలో టాస్క్‌ఫోర్స్ దాడులు

- పల్లి నూనె తయారీలో పటిక ఉపయోగం
- 600 లీటర్ల నూనెను సీజ్ చేసిన అధికారులు
- రూ.10లక్షల విలువ చేసే కాలం చెల్లిన సరుకులు స్వాధీనం
- రూ.లక్ష విలువ చేసే గుట్కా ప్యాకెట్లు పట్టివేత

- జమ్మికుంట 7లో



నాసిరకం సరుకులను స్వాధీనం చేసుకుంటున్నఅధికారులు

రూ.15.40 కోట్లతో అభివృద్ధి పనులు

- మూడేళ్ల టెండర్లకు ఆమోదం
- సిల్ట్ టెండర్ల రద్దు
- తడి, పొడిచెత్త సేకరణపై చర్చ
- స్టాండింగ్ కమిటీ తొలి సమావేశం

-కరీంనగర్ టౌన్ 6లో

రెండు వ్యాధులకు ఒకటే టీకా..



- నేటి నుంచి మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్ ప్రారంభం
- కార్యక్రమాన్ని ప్రారంభించనున్న కలెక్టర్, ఎమ్మెల్యే

- సుభాష్‌నగర్ 6లో

పాలీహౌస్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం..

● శ్రీధర్‌రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, రాజన్న సిరిసిల్ల



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో పాలీహౌస్ వ్యవసాయాన్ని చేయాలని, రైతులను ప్రొత్సహించడంతో పాటు కూరగాయలు, వివిధ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్రీధర్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16 పాలీహౌస్ కేంద్రాలు మంజూరు కాగా అందులో 15 ఫాలీహౌస్ కేంద్రాలలో కూరగాయలు, వివిధ రకాల పంటలతో పాటు పూలసాగులను కొనసాగుతున్నాయి. తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకునే వాకింగ్ టెన్నల్స్, షెడ్ నెట్ హౌసెస్‌లను ప్రారంభించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని అన్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే జిల్లాకు కేటాయించి టార్గెట్‌ను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో పాలీహౌస్ వ్యవసాయం కొనసాగుతుందా ?

శ్రీధర్‌రావు:జిల్లా వ్యాప్తంగా 17పాలీహౌస్ కేంద్రాలు మంజూరు కాగా అందులో 15 కేంద్రాలు పనిచేస్తున్నాయి. మిగతారెండు నిర్మాణ దశలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : పాలీహౌస్‌లలో ఏపంటలను సాగుచేస్తున్నారు ?

శ్రీధర్‌రావు :జిల్లాలో ఏర్పాటు చేసినఫాలీహౌస్ కేంద్రాల్లో జబ్బర, కీరదోస, జక్రీన్‌లతో పాటు వివిధ రకాల పూలసాగు చేస్తున్నారు. జబ్బరసాగు మూడు సంవత్సరాలు ఉంటుంది. కీర దోస ఆరునెలలు, జక్రీన్‌లు నాలుగునెలల పాటుసాగు చేస్తారు.

ఆంధ్రజ్యోతి :పాలీహౌస్ నిర్మాణాలకు సబ్సిడీ అందిస్తున్నారా ?

శ్రీధర్‌రావు : పాలీహౌస్ నిర్మించుకునేందుకు ముందుకు వచ్చే రైతులకు రూ. 25 లక్షల 32 వేల మంజూరు చేస్తారు. ఇందులో ఓసీ, బీసీలకు 75 శాతం సబ్సిడీ ఉండగా ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ ఉంటుంది. పావుఎకరం నుంచి పది ఎకరాలు ఉన్న రైతులు అర్హులు.

ఆంధ్రజ్యోతి : పాలీహౌస్‌ల కోసం దరఖాస్తులు వచ్చాయా ?

శ్రీధర్‌రావు: పాలీహౌస్‌ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించకపోవడంతో రైతులు ఎవరూ కూడా దరఖాస్తులు చేసుకోలేదు. గతసంవత్సరం మంజూరైన ఆరు పాలీహౌస్‌లలో కొన్ని నిర్మాణాలు పూర్తికాలేదు. అవి పూర్తయిన తరువాతనే కొత్తవాటిని మంజూరు చేస్తాం. అవసరమున్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్‌కార్డు, రెండు ఫొటోలతో దరఖాస్తు ఫారాలను పూరించి కార్యాలయంలో అందజేయాలి. గ్రామ సభలో తీర్మానం చేసి ఎంపిక చేస్తాం.

ఆంధ్రజ్యోతి : నిర్మాణాల సామగ్రిని అందిస్తున్నారా ?

శ్రీధర్‌రావు:ప్రభుత్వం పాలీహౌస్‌ల నిర్మాణాల కోసం 12 కంపెనీ లను ఎంపిక చేసింది. రైతులు మంజూరు సమయంలో ఎంపిక చేసిన కంపెనీవాళ్లకు భూమిని చూపించడంతో పాటు భూసార, నీటి పరీక్షలు చేపించాలి. కంపెనీవాళ్లే షెడ్డులను నిర్మించి అందిస్తారు.

ఆంధ్రజ్యోతి : కొత్త పథకాలు ప్రారంభమయ్యాయా ?

శ్రీధర్‌రావు : పాలీహౌస్‌ల నిర్మాణాలకు అధిక వ్యయం అవుతోంది. వాటి స్థానాల్లో తక్కువ ఖర్చుతో షెడ్డులను నిర్మించేందుకు వాకింగ్ టెన్నల్స్, షెడ్ నెట్ హౌస్‌ల పథకాలను ప్రారంభించింది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తాం.

కొట్టేయ్.. పర్‌ఫ్యూమ్

● యువతను ఆకర్షిస్తున్న స్ప్రేలు
● మార్కెట్‌లోకి వందల్లో బ్రాండ్‌లు
● స్టేటస్ సింబల్‌గా మారిన పర్‌ఫ్యూమ్స్
● యువతను ఆకట్టుకునే విధంగా కంపెనీల పోటీ





ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : 'పర్‌ఫ్యూమ్ కొట్టు కోవడంతోనే అమ్మాయిలు పరుగున వస్తారు...'.ఇదీ టీవీల్లో వచ్చే ఫేమస్‌యాడ్. ఇంకొన్ని గ్యాస్ లేని స్ప్రేలు మార్కెట్లో యువతను ఆకర్షిస్తున్నాయి. ఇలా మార్కెట్‌లో వందలాది రకాల పర్‌ఫ్యూమ్‌లతో యువతను ఆకట్టుకోవడానికి కంపెనీలు పోటీ పడుతున్నాయి. దానికి అనుగుణంగానే యువకులు కూడా నలుగురిలో ప్రత్యేకంగా, నచ్చే విధంగా ఉండాలనే తాపత్రయంలో పర్‌ఫ్యూమ్‌లపై మొగ్గు చూపుతున్నారు. గతంలో పట్టణాలకే పరిమితమైన పర్‌ఫ్యూమ్‌ల అమ్మకాలు ఇప్పుడు గల్లీల్లో ఉండే దుకాణాల్లో కూడా లభిస్తున్నాయి. అమ్మాయిలు, అబ్బాయిలకు వేర్వేరుగా కూడా పర్‌ఫ్యూమ్ స్ప్రేలు లభిస్తున్నాయి. కాలేజీ యువతనే కాకుండా రోజువారీగా పనిచేసుకునే వారు కూడా పర్‌ఫ్యూమ్‌లపై మొగ్గు చూపుతున్నారంటే ఎంతగా క్రేజ్ పడుతున్నారో అర్థమవుతోంది.



ఫర్‌ఫ్యూమ్‌లు

లైఫ్ స్టైల్

పలు రకాల బాడీ స్ప్రేలు....




పర్‌ఫ్యూమ్‌లు చిన్న సైజు నుంచి పెద్ద సైజుల వరకు లభిస్తున్నాయి. రూ.90 నుంచి రూ.500 ధరల్లో మార్కెట్లో దొరుకుతున్నాయి. యాక్స్, పాగ్, డేన్వర్, యంగేజ్, డెలివర్, నిజియా, టెంప్టేషన్ ఫార్క్ ఎవెన్యూ, యాక్టివిటీ, కెఎస్, సంతూర్, ఈవా, లేయర్ షాట్, బొట్లాగర్ల్, గుడ్ మార్నింగ్, సిక్రేట్, రీ బాక్, ఓజోన్, డేవోచ్, థౌంజడ్ ఇలా మార్కెట్‌లోకి యువతను ఆకర్షించే విధంగా పర్ ఫ్యూమ్‌ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రతి పర్‌ఫ్యూమ్ అమ్మకాల్లో ఐదు నుంచి పదిరకాల వరకు ప్లేవర్స్ లభించడం విశేషం.



● అన్ని వర్గాలవారు కొనుగోలు చేస్తున్నారు...

- బుస్స పవన్, సూపర్ మార్కెట్



పర్‌ఫ్యూమ్‌లు యువతే కాకుండా అన్నివర్గాల ప్రజలు ప్రస్తుతం కొనుగోలు చేస్తున్నారు. పర్‌ఫ్యూమ్‌ల ధరల విషయంలో ఎక్కువ ఉన్నా జనం వెనుకాడడం లేదు. పర్‌ఫ్యూమ్‌లలో అనేక రకాల ఫ్లేవర్స్‌ను అడుగుతున్నారు. అన్ని రకాల కంపెనీల పర్‌ఫ్యూమ్‌లను అందుబాటులో ఉంచుతున్నాం. ప్రత్యేకంగా యువతకు నచ్చే విధంగా కంపెనీలు కూడా మార్కెట్‌లోకి పర్‌ఫ్యూమ్‌లను విడుదల చేస్తున్నాయి.

పర్‌ఫ్యూమ్ ఉత్సాహాన్ని కలిగిస్తుంది....

- ఎస్‌కె అహ్మద్, ఉద్యోగి



పర్‌ఫ్యూమ్ ఉత్సాహాన్ని కలిగిస్తుంది. పర్‌ఫ్యూమ్ ప్లేవర్స్ అకర్షణీ యంగా ఉండడమే కాకుండా ఉత్సాహాన్ని కూడా కలిగిస్తాయి. జనంలోకి వెళ్లినపుడు ప్రత్యేక ఆకర్షణీయంగా ఉంటుంది.

కోరుట్ల సాయి ఆలయ సమాచారం



నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20
అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

● గొట్టె శంకర్, ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ ఉపాధ్యక్షుడు

సిరిసిల్ల టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీచేయాలి. ఆర్టీసీ కార్మికులకు ఏప్రిల్ నుంచి రావాల్సిన కొత్త పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలి. కార్మికులకు పనిభారంతో పాటు డిపోలోని అధికారుల ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోంది. దీంతో కార్మికులు మానసిక, శారీరక ఒత్తిడిలకు గురవుతున్నారు.కేఎంపీఎల్ పేరిట అధికారులు కార్మికులను వేధిస్తున్నారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీచేసి కార్మికులపై ఒత్తిడి తగ్గించాలి. డబుల్ డ్యూటీలకు డబుల్ వేతనాలు చెల్లించాలి. ఆర్టీసీలోని అద్దె బస్సులను రద్దు చేసి ప్రభుత్వమే కొత్త బస్సులను కొనుగో లు చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి. గుర్తింపు ఉన్న కార్మిక సంఘాల నాయకులకు ఆర్టీసీ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. గుర్తింపు పొందిన కార్మికసంఘం నాయకులకు డిపో స్థాయి నుంచి మొదలు పెడితే హెడ్ ఆఫీసు వరకు ఆర్టీసీ అధికారులు వత్తాసు పలకడం మంచి పరిణామం కాదు. ఆర్టీసీ అధికారులు కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. పని విధానంలో పక్షపాత ధోరణిని విడనాడి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలి.



ఉద్యోగి వాయిస్

29, 30 తేదీల్లో కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మె



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు ప్రధాన కార్యదర్శి శేఖర్

టవర్‌సర్కిల్: జిల్లాలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని కోరుతూ ఈ నెల 29, 30 తేదీల్లో టోకెన్ సమ్మెను కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తారని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, ఏఐయూటీయూసీ, సీఆర్‌పీఎస్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు పైడిపల్లి రాజు, జిందం ప్రసాద్, పోచమల్లు, సుంకరి సంపత్, తిరుపతిలు తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో కోతిరాంపూర్‌లోని సీఐటీయు కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనగం రాజమల్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 14ను అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మునిసిపల్, నగర పంచాయతీ కాంట్రాక్టు కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత అన్ని యూనియన్లపై ఉందన్నారు. ఈ సమ్మెను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయాలని, పర్మినెంట్ ఉద్యోగులు, కార్మికులు సంఘీభావంగా నిలవాలని రౌండ్‌టేబుల్ సమావేశం కోరింది. సమావేశంలో మున్సిపల్ నాయకులు కవ్వంపల్లి రవి, డి మురళి, ఎండి అజ్జు, కె అం కూష్, ఎం బుజ్జమ్మ, శివరాజు, జి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈడీ ప్రవేశ పరీక్షల్లో సైదాపూర్
విద్యార్థికి తొమ్మిదోవ ర్యాంకు


పత్తిపాక తిరుపతి

సైదాపూర్: మండలంలోని అమ్మనగుర్తి గ్రామానికి పత్తిపాక తిరుపతి ఎంఈడీలో 9వ ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించాడు. తిరుపతి 9వ ర్యాంకు సాధించడం పట్ల అతని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

ఉద్యోగాల్లో రాణించాలంటే సాఫ్ట్‌స్కిల్స్ తప్పనిసరి

● కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

తిమ్మాపూర్: ప్రభుత్వ ఉద్యోగులు వృత్తిలో రాణించాలంటే సాఫ్ట్ స్కిల్స్ తప్పనిసరిగా నేర్చుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మండలంలోని రామకృష్ణా కాలనీలో గల వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న మూడు రోజుల ప్రభుత్వ అధికారులకు ఈ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంహెచ్ఆర్‌డీ విభాగం ఈ శిక్షణను ఇస్తుందన్నారు. మన దేశంలో ఆరు రాష్ట్రాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందన్నారు. అందులో తెలంగాణ రాష్ట్రం కూడా ఉందన్నారు. ప్రతి జిల్లా నుంచి సుమారు 400 మంది ప్రభుత్వ అధికారులకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. 60 రోజుల్లో ఈ కోర్సు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నెల చివరి వరకు మూడువేల మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఉద్యోగి సాఫ్ట్ స్కిల్స్ తప్పని సరిగా కలిగి ఉండాలన్నారు. ఆర్డీవో రాజాగౌడ్, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, శిక్షకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, హాజరైన ప్రభుత్వ శాఖల అధికారులు

ప్రారంభోత్సవానికి ప్రొటోకాల్ పాటించలేదు

తిమ్మాపూర్: మండలంలోని మొగిలిపాలెంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రొటోకాల్ పాటించకుండా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం సరికాదని ఎంపీడీవో పవన్ కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. మొగిలిపాలెం గ్రామ పారిశుధ్య కార్మికుడితో 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగ్రామ సర్పంచ్, గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగినట్లు వాట్సప్, దినపత్రికల్లో వచ్చిన వార్తలపై వివరణ ఇచ్చారు. 2015-16 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా 13 లక్షల రూపాయల అంచనాలతో కూడిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎంజీఎన్ఆర్ ఇజీఎస్ నియమ బంధనల ప్రకారం ఇఇపీఐ యు(పీఆర్) కరీంనగర్, గ్రామ పంచాయతీ పర్యవేక్షణలో పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ భవనం 75 శాతం పూర్తయిం దని, ఇంకా 25 శాతం పూర్తి కావాల్సి ఉంద న్నారు. ఇంజినీరింగ్ అధికారులు గ్రామ పం చాయతీ భవనాన్ని ఇంకా గ్రామ పంచాయతీకి అప్పగించలేదని పని పూర్తయినట్లు ధృవీకరించలేదన్నారు. అంతేకాకుండా సంబంధిత అధికారులకుగాని, ఎంపీడీవోకు గాని, జిల్లా పంచాయతీ అధికారికిగాని కనీసం స్థానిక పంచాయతీ కార్యదర్శికిగాని, సంబంధిత మండల ప్రజాప్రతినిధులకు ఎ లాంటి సమాచారం లేకుండా గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలుపై సంబంధిత పై అధికారులకు తెలి యజేస్తున్నామని ఎంపీడీవో పవన్‌కుమార్ తెలిపారు.

రెడ్డీస్ లాబొరేటరీస్‌లో ఉద్యోగాలకు 19న ఇంటర్వ్యూలు

కరీంనగర్ టౌన్: జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ డాక్టర్ రెడ్డీస్ లెబొరేటరీస్‌లో సెల్ఫ్ మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎస్ఎంటీ) 70 పోస్టుల భర్తీకోసం ఈనెల 19న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డీఆర్‌డీవో ఎ వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్‌లోని స్వశక్తి కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీలో 60 శాతం మార్కులతపై పాసై ఉండాలని, 2017లో ఉత్తీర్ణులైనవారు మాత్రమే అర్హులని, 18 నుండి 20 సంవత్సరాలు నిండి ఉండాలని పేర్కొన్నారు. ఏడాదికి 1.45 లక్షల జీతం ఇవ్వబడుని, ఎంపికైనవారికి కంపెనీ ద్వారా రెగ్యులర్ డిగ్రీ చదివించబడుతుందని, సబ్సిడీ తో కూడిన హాస్టల్, భోజన వసతిని రెండు సంవత్సరాల వరకు కల్పించడం జరుగుతుందన్నారు. ఔత్సాహిక అభ్యర్థులు ఈ నెల 19న ఉదయం 10 గంటలకు ఈజీఎంఎం కార్యాలయం, స్వశక్తి కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

జిల్లాలో
మోస్తరు వర్షం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్ జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు 7.3 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదయింది. అత్యధికంగా శంకరపట్నం మండలంలో 30.6 మిల్లీ మీటర్ల వర్షం కురియగా, అత్యల్పంగా రామడుగు మండలంలో 1.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. కరీంనగర్‌లో 19, తిమ్మాపూర్‌లో 9.4, జమ్మికుంటలో 6.6, చొప్పదండిలో 6.3, మానకొండూర్, సైదాపూర్‌లో 4.8, హుజూరాబాద్‌లో 4.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.



సోషల్ వర్క్ సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశాలకు ఆహ్వానం

గణేశ్‌నగర్: ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోషల్ వర్క్ సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నితిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మెమో జిరాక్స్, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకొని కళాశాలలో సంప్రదించాలని,బ కోర్సు ఫీజుకు 1000 రూపాయలు తీసుకొని రావాలని సూచించారు. కోర్సు వివరాల కోసం కోర్సు కో-ఆర్డినేటర్ వై సత్యనారాయణను సంప్రదించాలని తెలిపారు.

రేపు తల్లిదండ్రులు - అధ్యాపకుల సంఘ విస్తృత స్థాయి సమావేశం

గణేశ్‌నగర్: ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో 18న తల్లిదండ్రులు - అధ్యాపకుల సంఘ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ పి నితిన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు సలహాలు, సూచనలతో పాటు కళాశాల అభివృద్ధి విద్యార్థులతో పాటు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సమావేశంలో పీటీఏ కన్వీనర్ టి కరుణాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి శ్రీనివాస్, అధ్యాపకులు ఎ శంకరయ్య, టి రాజయ్య, మొయినోద్దీన్, వై సత్యనారాయణ, యువి రఘురాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

19న కరీంనగర్ అర్బన్ పీఈటీల సమావేశం

కరీంనగర్ స్పోర్ట్స్: కరీంనగర్ అర్బన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులతో 19న ఉదయం 10 గంటలకు సప్తగిరికాలనీలోని సప్తగిరి ప్రభుత్వ పాఠశాలలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ అర్బన్ పాఠశాలల సమాఖ్య కార్యదర్శి డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఎంఈఓ చొక్కారెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. 2017-18 విద్యా సంవత్సరానికి గాను జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ పరిధిలో నిర్వహించే క్రీడా పోటీలపై చర్చించనున్నట్లు తెలిపారు.

21న డీఎస్ఈ కార్యాలయ ముట్టడి

కరీంనగర్ టౌన్: రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులపై జరుగుతున్న వివక్షకు నిరసనగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహించనున్న రాష్ట్ర విద్యాశాఖ సంచాలక కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు మాలోతు బలరాం నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యలపై విద్యాశాఖాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 26559 మెమోను రద్దు చేసి 342 జీవో ప్రకారం ప్రతి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయునికి ఎంఈడీ, పీజీ కోర్సు చదువుటకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడికి బహుజన టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడిముంజ శంకర్, ఎస్‌ఎస్‌టీటీఏ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజయ్య మద్దతు తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రెవెల్లి తిరుపతి, ఉపాధ్యక్షుడు ఎల్ రవినాయక్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, బీటీఏ రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు మార్వాడి గంగరాజు, గిరి సురేష్, నర్సింగం, ఎం శంకర్, రంగయ్య, భూక్య రాజన్న, తిరుపతినాయక్ పాల్గొన్నారు.

23న చలో సెక్రటేరియట్

టవర్‌సర్కిల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ 23న చలో సెక్రటేరియట్‌ను నిర్వహిస్తున్నామని సీఐటీయు జిల్లా కన్వీనర్ ఎడ్ల రమేశ్ తెలిపారు. బుధవారం నగరంలోని మిత్రాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన చలో సెక్రటేరియట్ కరపత్రం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వెట్టిచాకిరీకి విముక్తి కలగాలంటే ఐక్యంగా పోరాడటమే సరైన మార్గమన్నారు. చలో సెక్రటేరియట్‌కు జిల్లాలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ముల్కల శ్రీనివాస్, దేవయ్య, సంపత్, భరత్, అన్నపూర్ణ, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీబీసీఎస్‌పై ఎస్సారార్‌లో అవగాహన సదస్సు

గణేశ్‌నగర్: ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో బుధవారం సీబీసీఎస్(చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్)పై అధ్యాపకులు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, రిసోర్స్ పర్సన్ అనంతుల సతీష్‌కుమార్ సీబీసీఎస్‌పై అవగాహన కల్పించారు. సీబీసీఎస్‌లోని మూల్యాంకన విధానం, పలు అంశాలపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ జహీర్ అహ్మద్, కో-ఆర్డినేటర్ హర్‌జ్యోత్‌కౌర్, అధ్యాపకులు భిక్షపతి, రవీందర్‌రావు, రఘురామరెడ్డి, వడ్లూరి శ్రీనివాస్, ఎలిజబెత్‌రాణి, రాజేశ్, సత్యప్రకాశ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని శివారు కాలనీలు

- సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు
- ఎమ్మెల్యేతో కాలనీవాసుల మొర
- వేంకటేశ్వరకాలనీలో ఎమ్మెల్యే పర్యటన

కరీంనగర్ టౌన్: స్మార్ట్‌సిటీ వైపు వడివడిగా అడుగులు వేస్తున్న కరీంనగర్‌లో శివారుకాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో కుగ్రామాలను తలపిస్తున్నాయి. చిరుజల్లులకే చిత్తడయ్యేరోడ్లు, ఇళ్ల మధ్య కుంటలు తలపించే మురుగునీటి కుంటలతో స్థానికులు సతమతమవుతున్నాయి. మురుగునీటి గుంతల్లో గేదెలు, పందులు, స్వైర విహారం చేస్తున్నాయి. పిచ్చిమొక్కలు, దుర్వాసన, దోమలు అధికమవడంతో శివారు కాలనీవాసులను కంటి మీద కునుకు లేకుండా అవుతోంది. కొన్ని కాలనీల్లో నల్లానీరు, వీధి దీపాలు కూడా లేవు. సమస్యలతో నిత్యం ఇబ్బందులు పడుతున్నా కార్పొరేషన్ స్థాయి పన్నులు చెల్లించక తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దుతామని, ఐదేళ్లలో వేయి కోట్ల రూపాయలతో కరీంనగర్ దేశంలోని 100 ఆకర్షణీయ జాబితాలో చేరిపోతుందని నాయకులు చెప్తున్నా మూడేళ్లుగా తమ కాలనీల్లో సమస్యలపై దృష్టిసారించడం లేదని శివారు ప్రాంతాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం బల్దియా కార్యాలయం, పాలకవర్గం చుట్టూ తిరిగి విసిగు చెందిన ఒక్కో ప్రాంతం వారు ఇపుడు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వద్దకు వెళ్లి మొరపెట్టుకుంటున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన హౌసింగ్‌బోర్డులో కనీసం నడిచేందుకు వీలులేకుండా రోడ్లు బురదమయంగా మారాయంటూ ఆడివిజన్ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్ కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని కాలనీకి తీసుకెళ్లి సమస్యలను చూపించారు. అంతకుముందు శ్రీహరినగర్‌కాలనీలో పోలీసు ట్రైనింగ్ స్కూల్ నుంచి వెలువడుతున్న మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నామంటూ ఆ ప్రాంత ప్రజలు డివిజన్ కార్పొరేటర్ కర్రెలింగయ్యతో కలిసి ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఇలా ఒకరి తర్వాత ఒకరు ఎమ్మెల్యేతోవారి సమస్యలను మొరపెట్టుకుంటున్నారు. సోమవారం 30వ డివిజన్‌లో మిషన్ భగీరథ పనుల ప్రారంభోత్సవానికి వెళ్లిన ఎమ్మెల్యే కమలాకర్‌ను వెంకటేశ్వర నగర్‌కాలనీ రోడ్డు నెంబర్1 ప్రాంత ప్రజలు కలిసి సమస్యలపై ఏకరువు పెట్టారు. తమ డివిజన్‌లోని దుస్థితిని చూసి తమకు న్యాయం చేయాలని వేడుకోవడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యను పరిశీలించారు. నెలరోజుల్లోగా సమస్యలకు పరిష్కారం చూపాలంటూ నగరపాలక సంస్థ కమిషనర్‌ను ఆదేశించారు. అలకాపురి కాలనీ, కట్టరాంపూర్, విద్యానగర్, కొత్తయాస్వాడ, వావిలాలపల్లి, దుర్గమ్మగడ్డ, సుభాష్‌నగర్, కిసాన్‌నగర్, హనుమాన్‌నగర్ వంటి శివారుకాలనీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అభివృద్ధి చెందిన ప్రధాన రహదారులు, ప్రాంతాలపైనే కాకుండా శివారుకాలనీలపై దృష్టిసారించాలని కోరుతున్నారు.


జనావాసాల మధ్య ఉన్న మురుగునీటి గుంత


సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కమలాకర్

వింధ్యావ్యాలీ పాఠశాలలో నీతి కథల పోటీలు

కరీంనగర్ కల్చరల్: స్థానిక మెహర్‌నగర్‌లోని వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాలలో విద్యార్థి దశ నుంచే నైతిక విలువలకు ప్రాముఖ్యత ఇవ్వడం అనే లక్ష్యంతో ఎథికల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నీతి కథల పోటీలు నిర్వహించారు. డి శ్రేయాస్ (4వ), డి శ్రీలిఖిత (2వ), కె వర్షిత (2వ) విద్యార్థులు నగదు బహుమతులను గెలుచుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు, ప్రిన్సిపాల్ జాయిస్ ఆనంద్, ఇంచార్జి జి ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నీతి కథను వివరిస్తున్న విద్యార్థి

ఐస్ స్కేటింగ్‌లో జిల్లా క్రీడాకారులకు పతకాలు



ఐస్ స్కేటింగ్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్: ఢిల్లీలోని గుర్‌గావ్‌లో 12 నుంచి 15వ తేదీ వరకు జరిగిన జాతీయ ఐస్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు 5 పతకాలను సాధించి తమ సత్తా చాటారు. వివిధ విభాగాల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జిల్లా క్రీడాకారులు మహేశ్ (బంగారు), సంయుక్త (బంగారు), సమంత (రజత), వైష్ణవి (కాంస్య), అర్పిత్ (కాంస్య)లు విశేష ప్రతిభ చాటి పతకాలను సాధించారని జిల్లా స్కేటింగ్ కోచ్ అనిల్ ఢిల్లీ నుంచి తెలిపారు. క్రీడాకారులను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జి అశోక్ కుమార్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, జిల్లా క్రీడా శాఖ కోచ్‌లు సిబ్బంది అభినందించారు.

కొనసాగిన ప్రతిష్ఠోత్సవాలు

కరీంనగర్ కల్చరల్: స్థానిక దేవళ్లపురిలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ప్రతిష్ఠోత్సవాలు బుధవారం కొనసాగాయి. మూలమంత్ర హోమాలు, ప్రత్యేక పూజలు, అధివాసాలు జరిగాయి. నాగరాణి భాగవతారిణి హరికథ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కె సురేశ్, ఎం సురేశ్, రాజవీరయ్య, భద్రయ్య, రమేశ్, కాశీనాథం, ప్రభు, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

కరీంనగర్ టౌన్: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్ఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు గైని సంతోష్ కుమార్ ఆరోపించారు. బుధవారం స్థానికంగా మాట్లాడారు. విద్యారంగ సమస్యలను పూర్తిగా విస్మరించి టీఆర్ఎస్పార్టీ అనుబంధ టీఆర్ఎస్వీ సభ్యత్వాల నమోదు చేపట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మద్దెల గట్టుయాదవ్, టీడీపీ నగర అధ్యక్షుడు కళ్యాడపు ఆగయ్య, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, నగర అధ్యక్షుడు సాయితేజ, నాయకులు కిరణ్‌కుమార్, విశాల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో క్రీడాకారులకు పతకాలు

కరీంనగర్ స్పోర్ట్స్: ఢిల్లీలోని తలకటోరా ఇండోర్ స్టేడియంలో ఈ నెల 11 నుంచి 13 వరకు నిర్వహించిన ఇండిపెండెన్స్ కప్ జాతీయ కరాటే పోటీల్లో కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ క్రీడాకారులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినట్లు మాస్టర్ గౌరు రాజిరెడ్డి తెలిపారు. సబ్ జూనియర్, బాలికల కటాస్ విభాగంలో ఎస్ ప్రియదర్శిని, డి మాలతిలు రజత పతకాలు సాధించగా క్యాడెట్ బాలుర స్పారింగ్ విభాగంలో జి చిరంజీవి, బి ధనుష్‌లు రజత పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి భరత్‌శర్మ అభినందించారు.



కరాటేలో సాధించిన పతకాలతో క్రీడాకారులు

రేపు వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

హుజూరాబాద్ రూరల్: ఈ నెల 18న మధ్యాహ్నం 2గంటలకు ఎమ్మార్సీ నందు మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసే వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశానికి వ్యాయామ ఉపాధ్యాయులు హాజరు కావాలని కన్వీనర్ శ్యాంసుందర్, సెక్రటరీ కె శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-14, అండర్-17 బాలబాలికల క్రీడల నిర్వాహణ కోసం ఏర్పాటు చేసే ఈ కార్యక్రమానికి జడ్పీ, ప్రభుత్వ, ఎడెడ్, గురుకుల, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యా వలంటీర్లు హాజరు కావాలని వారు తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

ఇల్లందకుంట: మండలంలో గిర్దావార్‌గా పని చేస్తున్న రాజ మధుకర్‌ను, వీఆర్వో కుమార్, వీఆర్‌ఏ మధులను తహసీల్దార్ కస్తూరోజు రమేష్ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సన్మానించారు. పంద్రాగస్టును పురస్కరించుకొని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నా రన్నారు.

విద్యార్థుల ప్రాణాలంటే లెక్కలేదా ?

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దేశిని కోటి

జమ్మికుంట రూరల్: విద్యార్థుల ప్రాణాలంటే పాలకులకు, అధికారులకు లెక్క లేదా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దేశిని కోటి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల వద్దకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చెట్ల కింద కూర్చొని చదు వుకుం టున్న విద్యార్థులను చూసి ప్రశ్నించారు. గోడలు శిథిలావస్థలో ఉన్నాయని, అంతే కాకుండా ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని విద్యార్థులు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ 60ఏళ్ల క్రితం నిర్మించిన పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, వెంటనే కూల్చివేయాలని సంబంధిత అధికారులు రెండేళ్ల క్రితమే ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోక పోవడం బాధకరమన్నారు. నూతన పాఠశాల భవన నిర్మాణ ప నులు రెండు ఏళ్లుగా నత్తనడుకన సాగుతున్నాయని తెలిపారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోవడం బాధకరంగా ఉందన్నారు. ప్రమాదం జరిగే వరకు స్పందించరా అని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవనంలోకి విద్యార్థులను పంపించేలా తక్షణమే నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆ ధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.


విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

నేటి నుంచి మీజిల్స్ రూబెల్లా వ్యాధి నిరోధక టీకాలు

హుజూరాబాద్: ఈ నెల 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు మీజిల్స్ రూబెల్లా వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయనున్నట్లు హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజమౌళి, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్‌లు తెలిపారు. బుదవారం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలకు ఈ టీకాలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. హుజూరాబాద్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు 315, ప్రైవేట్ పాఠశాలలు 51, అంగన్‌వాడీ కేంద్రాలు 284 ఉన్నాయన్నారు. ఇందులో చదివే బాలబాలికలకు ఉచితంగా టీకాలు వేస్తామన్నారు.

రూబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ

వీణవంక: మండలంలో కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ టీకాను 9నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికి తల్లిదండ్రులు ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్, ఏఎన్ఎంలు, విద్యార్థులు తదిరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయాలు.. మూలమలుపులు

● హెచ్చరిక బోర్డులు లేక వాహనదారుల ఇబ్బందులు ● పట్టించుకోని అధికారులు


సోమారం నుంచి ఎక్లాస్‌పూర్ వెళ్లే రహదారిలో ప్రమాదకరమైన మూలమలుపు

సైదాపూర్: మండలంలోని పలు రహదారుల వెంట ఉన్న మూలమలుపులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. రోడ్లు నిర్మించిన తర్వాత అధికారులు కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేకపోవడంతో వాహనదారులకు మూలమలుపు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని హుస్నాబాద్- హుజూరాబాద్ రహదారి వెంట ఎలబోతారం గ్రామ చివరలో, జాగీర్‌పల్లె కట్టు కాలువ వద్ద, సైదాపూర్-దుద్దెనపెల్లి మధ్య ప్రమాదకర మూలమలుపులు ఉన్నాయి. అంతేకాక సోమారం గ్రామం నుంచి ఎక్లాస్‌పూర్ వెళ్లే దారిలో తాళ్ల వద్ద, ఎక్లాస్‌పూర్ నుంచి దుద్దెనపెల్లి వెళ్లే రోడ్డులో, ఎలబోతారం నుంచి బొమ్మకల్ వెళ్లే రోడ్డులో ప్రమాదకరంగా మూల మలుపులు ఉన్నాయి. వీటి వద్ద హె చ్చరిక బోర్డులు లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని మూలమలుపుల వద్ద రోడ్డు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగి రోడ్డు పైకి రావడంతో ఎదురు వచ్చే వాహనాలు కనబడుట లేదని వాహనదారులు చెప్తున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని, మూల మలుపుల వద్ద చెట్లను తొలగించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించి, ప్రమాదాలు జరుగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

● మూలమలుపులు కనబడక ప్రమాదాలు

వీరగోని మొగిలిగౌడ్, సోమారం



సోమారం-ఎక్లాస్‌పూర్ రహదారిలో తాళ్ల వద్ద ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా ఉండి వాహదారులకు కనబడక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. పెద్ద ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి మూలమలుపుల మధ్య తొలగించాలి.

● హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

కొంకట సురేష్, ఆటో డ్రైవర్, ఎక్లాస్‌పూర్



మండలంలో రహదారుల వెంట ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా ఉండి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి మూలమలుపుల మధ్య హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి.

ఘనంగా పోచమ్మ బోనాలు

హుజూరాబాద్ రూరల్: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో నూతనంగా నేర్చుకున్న కోలాట బృందం మహిళలు బుధవారం ఘనంగా పోచమ్మ బోనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నెత్తిన బోనాలతో పెట్టుకొని గ్రామంలోని వీధుల గుండా కోలాట నృత్యాలు చేస్తూ పోచమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వానలు కురువాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, యువతి, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాలవికాస రక్షిత నీటి ప్లాంట్ ప్రారంభం

హుజూరాబాద్ రూరల్: మండలంలోని చిన్నపాపయ్యపల్లె గ్రామంలో బుధవారం బాలవికాస రక్షిత నీటి ప్లాంట్‌ను ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ సంస్థ ప్రతినిధి నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటిని శుద్ధికరణ చేసి తాగడం వల్ల ఏర్పడే లాభాలపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ తనుగుల దేవి, ఉపసర్పంచ్ గీసిడి కోమాల్‌రెడ్డి, ప్లాంట్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానం

సైదాపూర్: మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను తహసీల్దార్ సురేఖ, ఈవోపీఆర్‌డీ వినోద, వీఆర్వో మాచమల్ల శ్రీనివాస్, వీఆర్‌ఏ బీస రవీందర్‌లకు ప్రశంస పత్రాలను అందుకున్నారు. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పేరేడ్ గ్రౌండ్‌లో మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా మంగళవారం ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వీరిని బుధవారం తమ కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు.

విద్యార్థుల ర్యాలీ

హుజూరాబాద్ టౌన్: మీజిల్స్ రూబెల్లా వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం పట్టణంలో విద్యార్థులతో చెల్పూర్ పీహెచ్‌సీ వైద్యుడు సుమన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సుమన్ మాట్లాడుతూ నేటి నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ అంగన్‌వాడీ కేంద్రాలలో ఉచితంగా మీజిల్స్ రూబెల్లా టీకా అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటించాలి

● మండల బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం

సైదాపూర్: సెప్టెంబర్ 17న రాచరిక పాలన నుంచి విముక్తి కలిగిందని, ఆ రోజును ప్రభుత్వం తెలంగాణ విమోచణ దినంగా ప్రకటించాలని బీజేపీ మండలాధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సురేఖకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు తహసీల్దార్‌కు వినతి పత్రం అందించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలకు విమోచనం కలగిన సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కిషాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు కంది మల్లారెడ్డి, నాయకులు గుర్రాల రవీందర్‌రెడ్డి, కొండ మల్లయ్య, గంగిశెట్టి శ్రీనివాస్, అయిలేని మధుమోహన్‌రెడ్డి, మునిపాల అయిలయ్య, కె తిరుపతి, వి రాజేశ్వర్రావు, ఎ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పెరిగిన మొక్కజొన్న సాగు విస్తీర్ణం


ఇప్పల్‌నర్సింగాపూర్‌లో ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట

హుజూరాబాద్: ఈ ఖరీఫ్‌లో మెట్టప్రాంత రైతులు అధిక మొత్తంలో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. వర్షాలు కూడా మొక్కజొన్న, పత్తి పంటలకు అనుకూలంగా పడుతున్నాయి. ప్రస్తుతం మొక్కజొన్న పంటలు పీచు దశలో ఉంది. గత సంవత్సరం డివిజన్‌లోని జమ్మికుంట, హుజూరాబాద్, వీణవంక, ఇల్లందకుంట, శంకరపట్నం, సైదాపూర్ మండలాల్లో 10వేల హెక్టార్లలో మొక్కజొన్న పంట సాగు చేయగా ఈసారి 16వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. మొక్కజొన్నలకు గత సంవత్సరం మద్దతు ధర కంటే ఎక్కువగా ఉండడంతో ఈసారి రైతులు మొక్కజొన్న సాగుపై ఆసక్తి చూపుతున్నారు. కొంత మంది సీడ్ వ్యాపారులు కూడా మొక్కజొన్నను ట్రాయల్ సీడ్ కింద ఇచ్చారు. క్వింటాల్‌కు కంకితో కలుపుకొని రూ. 1100లకు ధర ఇచ్చేందుకు రైతులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. పంట వేసినప్పటి నుంచి ఇప్పటి వరకు మొక్కజొన్న ఎండిపోకుండా వర్షాలు అదును ప్రకారంగా కురిశాయి. దీంతో మొక్కజొన్న పంట ఏపుగా పెరిగాయి. నెల రోజుల్లో మొక్కజొన్న పంట రైతుల చేతికి రానుంది. ఎస్సారెస్పీ ఆయకట్టు కింద రైతులు మాత్రం వరినాట్లు వేశారు. ఏదేమైనా పదిహేను రోజుల్లో మరో వర్షం పడితే రైతులకు మొక్కజొన్న పంట దక్కనుంది.

ఘనంగా శ్రీకృష్ణష్టామి వేడుకలు

వీణవంక: మండల కేంద్రంతో పాటు ఘన్ముక్ల గ్రామంలో శ్రీకృష్ణష్టామి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ఉట్టిని లస్మక్కపల్లె యువకులు కొట్టడంతో వారికి రూ.1116 నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ దామోదర్‌రెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు గంగడి తిరుపతిరెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొర్రె రాజమౌళి, సర్పంచ్‌లు సీనాల ఐలయ్య, గెల్లు లక్ష్మిమల్లయ్య, నాయకులు మర్రిస్వామి, రవియాదవ్, మల్లయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

రుబెల్లా టీకాపై కరపత్రాల పంపిణీ

సుభాష్‌నగర్: బాలాజీనగర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనిధి చిట్స్ సహకారంతో తట్టు, రుబెల్లా టీకా ప్రాముఖ్యతపై రూపొం దించిన కరపత్రాలను బుధవారం నగరంలోని కాలనీల్లో పంపిణీ చేశారు. 17 నుంచి 25వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీకా ఉచితంగా వేస్తారని క్లబ్ బాధ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలాజీనగర్ లయన్స్‌క్లబ్ బాధ్యులు హెచ్ రాజిరెడ్డి, వెంకట రమణారెడ్డి, భగత్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి

● టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్ట నరేందర్



సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట నరేందర్

టవర్‌సర్కిల్: టీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలన గాడి తప్పిందని, ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని, టీఆర్ఎస్ పాలకులు నగర అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్ట నరేందర్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ నాయకులు ప్రతిపక్షాలను విమర్శించడం, ఏదో చేశామని సంబరాలు జరుపుకోవడం మినహా నగర ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. చిన్నపాటి వర్షాలకే రోడ్లు పూర్తిగా చెడిపోయి ప్రజలు నడవటానికే నానా తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులు అస్తవ్యస్తంగా గుంతల మయంగా మారాయని, వాహనదారులు ఆయా రోడ్లపై ప్రయాణించటానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పారిశుధ్యం అధ్వానంగా మారిందన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కుళాయిల్లో మంచినీరు మురికిగా వస్తోందని వాటిని తాగడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హరితహారం మొక్కలు ఇప్పటికి నాటకుండా మార్క్‌ఫెడ్, మానేరు శివారులో వందలాది మొక్కలు పడిఉన్నాయన్నారు. రోడ్ల గుంతలను పూడ్చాలని లేకపోతే టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు కళ్యాడపు ఆగయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు గాజె రమేశ్, నాయకులు ఆడెపు కమలాకర్, దామెర సత్యం, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

రుబెల్లా టీకా ప్రచారకర్తలుగా లయన్స్ క్లబ్ బాధ్యులు



బెలూన్ వద్ద కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ రాజేశం

సుభాష్‌నగర్: ప్రభుత్వం, డబ్ల్యుహెచ్ఓ, యునిసెఫ్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్‌ని ప్రచారకర్తలుగా నిర్వహిస్తున్నారని లయన్స్ క్లబ్ బాధ్యులు తెలిపారు. బుధవారం జడ్పీ కార్యాలయ ఆవరణలో డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రాజేశంతో కలిసి ఎల్‌సీఐఎఫ్ లోగో ఉన్న బెలూన్‌ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ లోగోతో ఉన్న 25 బెలూన్‌లను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అన్వర్ ఉనిసా తప్రి, లయన్స్ క్లబ్ ఐపీడీజీ చిదుర సురేష్, పీడీజీ కొండా వేణుమూర్తి, జిల్లా కో ఆర్డినేటర్ వాసుదేవారెడ్డి, జడ్‌సీ ఎలగందుల మునీందర్, కాళేశ్వరి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మునిపల్లి వనిత, మానేర్ క్లబ్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారావు, డీసీ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

'ఇళ్లను కూల్చేసి రోడ్లను విస్తరించవద్దు'

కరీంనగర్ టౌన్: నగరంలోని 7వ డివిజన్ పరిధిలోని హస్నేనిపుర, మజీదేనియాం రోడ్డులో గల ఇళ్లను కూల్చి వేసి రోడ్డును విస్తరించడం మానుకోవాలని టీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి మీర్జా అజ్మత్ అలీబేగ్ కోరారు. బుధవారం ఆయనతోపాటు వసీమ్ అహ్మద్, సత్యం, సయ్యద్ అబ్దుల్ రజాక్, అలీ, అన్వార్, జావిద్, ఆదిల్, అల్మాజ్, అబ్దుల్లా, నజీర్, జునేద్‌ఖాన్‌లు మున్సిపల్ కమిషనర్ కె.శశాంకను కలిసి వినతి పత్రం సమర్పించారు. రోడ్డు వెడల్పు చేసి తమ ఇళ్లను కూల్చవద్దంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు కూడా వెడల్పు చేయాల్సిన అవసరం లేదని తీర్పునిచ్చిందన్నారు.

బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు సైనికుల్లా కృషి చేయాలి

● పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

కరీంనగర్ టౌన్: 2019 ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన జన్మదిన వేడుకలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. పేద ప్రజల అవసరాలను తీర్చడంతోపాటు వారిసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్రంలో పార్టీ విజయకేతనం ఎగురవేసేందుకు ఇప్పటి నుంచే కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొరివి వేణుగోపాల్, న్యాలకొండ నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మేకల్ ప్రభాకర్, సుంకపాక విద్యాసాగర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బషిరొద్దీన్, నాయకులు అశోక్, ఆదికేశవ్, భగవాన్‌రెడ్డి, సంజీవరెడ్డి, దేవేందర్‌రెడ్డి,జితేందర్‌రెడ్డి, అతిఫ్, అజర్, అస్లామ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన నాయీ బ్రాహ్మణ సంఘం



సీపీని సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

సుభాష్‌నగర్: పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డిని బుధవారం జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీ చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్, కార్డెన్ సెర్చ్ లాంటి కార్యక్రమాలవల్ల ఎంతో ప్రాణం నష్టాన్ని నివారించాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల జయరాం, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాముల రమేశ్, నాగవెల్లి రాజేశ్, కార్యదర్శి కంది వెంకటేశ్, మండల హరికృష్ణ, గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హరితహారం వీడియో ఆల్బం చిత్రీకరణ ప్రారంభం

కరీంనగర్ కల్చరల్: జాగో బంజార కళాసమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న హరితహారం వీడియో ఆల్బం చిత్రీకరణను బుధవా రం బైపాస్ వద్ద మేయర్ రవీందర్‌సింగ్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు హరితహారాన్ని విజయ వంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తిరుపతి నాయక్, వేణు, చిత్ర బాధ్యులు రవళి, నాగరాజు నాయక్, అరుణాదేవి, సాయి కిరణ్, గోవింద్ పాల్గొన్నారు.



క్లాప్ కొడుతున్న మేయర్ రవీందర్‌సింగ్

ఆర్ట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం



నిరంజన్

సుభాష్‌నగర్: శాతవాహన ఆర్ట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రంగు నిరంజన్, ప్రధానకార్యదర్శిగా టి ఓంకార్, కోశాధికారిగా వి అశోక్, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, రాము, ప్రచార కార్యదర్శిగా ప్రభు, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశం, శ్రీనివాస్, సతీష్, అశోక్, సంపత్, రవి, రమేశ్, సంపత్, వెంకటేశ్, శంకర్, శాశ్వత సహ మండలి సభ్యులుగా బి సత్యనారాయణ, జీఆర్ చారి, పి గోపి, ఎం సత్యనారాయణ, ఎం శ్రీనివాస్, ఎం శంకర్‌లను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులుగా చంద్రశేఖర్, రమేశ్

కరీంనగర్ టౌన్: కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులుగా పిట్ట చంద్రశేఖర్, జొన్నల రమేశ్‌లను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కటకం మృత్యుంజయం ఉత్తర్వులు జారీ చేశారు. ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిల నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, రమేశ్‌లు తమ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

'షాదిషగున్‌ను ముస్లిం యువత సద్వినియోగం చేసుకోవాలి'

కరీంనగర్ టౌన్: మైనార్టీ యువత కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన షాదిషగున్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. బక్రీద్ పండుగ సందర్భంగా బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బషీరొద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆమేర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలల విద్యార్థులకు దుస్తుల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ విద్య అవసరమని, కుల, మతాలకతీతంగా ప్రతి ఒక్కరు చదువుకుంటేనే భావి జీవితం సుఖమయంగా ఉంటుందని చెప్పారు. ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఫర్నీచర్, కంప్యూటర్ ల్యాబ్ లేదని, ప్రహరీగోడ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బషిరొద్దీన్ తెలిపాడు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరింపజేసేందుకు కృషిచేస్తానని అన్నా రు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి, జితేందర్, జమాల్, అతీఫ్, అజర్, కలీమ్, సాజిద్,అస్లామ్, ఫిరోజ్ పాల్గొన్నారు.



దుస్తులను పంపిణీ చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

ప్రభుత్వ కార్యాలయాలను ఆధునీకరించాలి

రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్



ఉద్యోగ సంఘం నాయకులతో మాట్లాడుతున్న మంత్రి ఈటల

తిమ్మాపూర్: అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఆధునీకరించాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన అనంతరం ఎస్ఆర్ఎస్‌పీ విశ్రాంతి భవనంలో టీఎన్‌జీవో నాయకులతో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటిని ఆధునీకరించాలని, వాటికి ఎన్ని డబ్బులు కావాలన్నా ప్రత్యేక నిధి ద్వారా ఏర్పాటు చేస్తానని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కార్పొరేట్ హంగులతో రూపుదిద్దుకోవాలన్నారు. ఫర్నీచర్, మరుగుదొడ్లు, కార్యాలయాలకు కావాల్సిన వాటన్నింటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ లెవల్ ఫర్నీచర్‌ను అందిస్తున్నామన్నారు. కార్యాలయ పునరుద్ధరణ కోసం ఎన్ని నిధులైనా ఇస్తామన్నారు. అభివృద్ధిలో జిల్లా అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా నిలవాలన్నారు. పది రోజుల్లో ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని డిపార్ట్‌మెంట్ల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామన్నారు. జిల్లాలో పేదల ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించామని, రాష్ట్రంలో ఒక్క కరీంనగర్ జిల్లాలోనే కార్పొరేట్ బస్టాండ్ నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల ఆధునీకరణ పనులు నాలుగైదు నెలల్లో పూర్తి చేయాలని ఉద్యోగ సంఘ నాయకులను మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టింగో రాష్ట్ర కార్యదర్శి సంగం లక్ష్మణ్‌రావు, టీఎన్‌జీవో ఎల్ఎండీ అధ్యక్షుడు మామిడి రమేశ్, నాయకులు ఎ ప్రదీప్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడు గ్రామాలలో విగ్రహాల ప్రతిష్ఠాపన



పోచంపల్లిలో పాల్గొన్న ఆరెపల్లి మోహన్

మానకొండూర్: మండలంలోని కెల్లెడు, పోచంపల్లి, కందులపల్లి గ్రామాలలో బుధవారం భూలక్ష్మి, మాలక్ష్మి, బొడ్డురాయిని ప్రతిష్ఠించారు. ఆయా గ్రామాలలో గ్రామస్థులు ఇంటి వద్ద నుంచి గుమ్మడికాయ, నైవేద్యం సమర్పించి గొడ్డ గోదా, పాడిపంట, పిల్లాపాపలు చల్లంగా ఉండాలని హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మాజీ విప్ ఆరెపల్లి మోహన్, ఎంపీపీ మాతంగి లింగయ్య, సర్పంచ్‌లు ఏరుకొండ స్వప్న, పోలం గోపాల్, ఉపసర్పంచ్‌లు గోపు నారాయణరెడ్డి, మాతంగి పుల్లయ్య, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు గోపు రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ గోశెట్టి సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు యాళ్ళ వెంకట్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ కొండ్ర శంకర్, రెడ్డి, యాదవ, ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు గోపు సురేందర్‌రెడ్డి, కాల్వ శ్రీనివాస్, కొలని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్ శ్రీకాంత్‌రావును సన్మానించిన అధికారులు



శ్రీకాంత్‌రావును సన్మానిస్తున్న నీటి పారుదల శాఖ అధికారులు, నాయకులు

తిమ్మాపూర్: ఇందిరమ్మ వరద కాలువ విభాగం పర్యవేక్షణ ఇంజనీర్ శ్రీకాంత్‌రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఎక్సలెన్సీ అవార్డును ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. శ్రీకాంత్‌రావు మిడ్‌మానేర్ పనులను అకుంఠిత దీక్షతో చేపట్టినందుకు గాను ప్రభుత్వం అవార్డును ప్రకటించిందని టింగో రాష్ట్ర అధ్యక్షుడు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రావుతో పాటు ఈఎన్సీ అనిల్‌కుమార్‌లను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో టింగో రాష్ట్ర కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, టీఎన్జీవో ఎల్ఎండీ యూనిట్ అధ్యక్షుడు మామిడి రమేశ్, టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు ఎ ప్రదీప్, కార్యదర్శి వీ అమరేందర్‌రెడ్డి, టెక్నికల్ అసోసియేషన్ కార్యదర్శి ఈ చంద్రశేఖర్, జీ శ్రీనివాస్, వీ ప్రసాదరెడ్డి, ఎల్ రాంచంద్రారెడ్డి, ఎం లక్ష్మన్, పి సత్యనారాయణ, ఈ కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న బొమ్మ శ్రీరాంచక్రవర్తి

చిగురుమామిడి: ఎంతో మంది ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణను పరిపాలిస్తున్న ప్రభుత్వానికి జబాబుదారీ తనం లేదని, ఈ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు గుణపాఠం చెబుతారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. బుధవారం మండలంలోని సుందరగిరి పంచాయతీ పరిధిలోని బంజరుపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన తాడం రవీందర్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియంతృత్వ ధోరణితో ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాష్ట్రంలో కొనసాగుతున్న దొరల పరిపాలన మునుముందు సాగబోదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అనేక వాగ్దానాలను విస్మరించారని ఆరోపించారు. ప్రజల సమస్యలను పక్కదారి పట్టించేందుకు కొత్త కొత్త విషయాలను తెరపైకి తెచ్చి పథకాల పేరుతో మభ్య పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో వంగర మల్లేశం, చిటుమల్ల రవీందర్, బోయిని సురేష్, నాగేశ్వర్, కోనేటి రాములు, లచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

బాలవికాస సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో బుధవారం బాలవికాస మినరల్ వాటర్ ప్లాంట్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేయాలని తీర్మానించారు. కొందరు చేస్తున్న ఆరోపణలను సమావేశం తీవ్రంగా ఖండించింది. మినరల్ వాటర్ ప్లాంట్‌కు రూ.1.5లక్షలు విరాళంగా ఇచ్చిన మాజీ సర్పంచ్ వెల్దండి రమణను అభినందించారు. రాజకీయాలకు అతీతంగా వాటర్ ప్లాంట్‌ను నడిపించాలని సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులతో పాటు మాజీ సర్పంచ్ వెల్దండి రమణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్లపై అవగాహన ర్యాలీ



పచ్చునూర్‌లో నిర్వహిస్తున్న విద్యార్థుల ర్యాలీ

మానకొండూర్: మండలంలోని పచ్చునూర్ గ్రామంలో బుధవారం మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్లపై విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గ్రామంలో తిరిగి వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లలో, అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం నుంచి 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు వ్యాక్సిన్లు వేస్తున్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ గోపు మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ పారునంది సరమ్మ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన్నెంపల్లిలో..

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిమ్మాపూర్ మండల ఎంపీపీ బూడిద ప్రేమలత హాజరై మాట్లాడారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు 9 నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన చిన్నారులకు వ్యాక్సిన్లు వేస్తామన్నారు. ర్యాలీలో విద్యార్థులు ప్ల కార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, శ్రీనివాసరాజు, ఏఎన్ ఎం ప్రణీత, ఆశా వర్కర్లు రజిత, శైలజ పాల్గొన్నారు.

పాత బోరుబావిని పూడ్చిన పోలీసులు



పాత బోరుబావిని పూడ్చుతున్న ఎక్స్‌కవేటర్

శంకరపట్నం: కేశవపట్నం పోలీస్ క్వార్టర్స్‌లో ఉన్న పాత బోరుబావిని బుధవారం స్థానిక ఎస్ఐ ఎల్ శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు ఎక్స్‌కవేటర్ సహాయంతో పూడ్చివేశారు. పాత బోరుబావి ప్రమాదకరంగా ఉండడంతో పోలీసులు పూడ్చి వేశారు. బోరుబావిని పూడ్చివేసిన ఎస్ఐని కాలనీవాసులు అభినందించారు.

బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా వెంకట్



రాయిని వెంకట్

శంకరపట్నం: బీసీ విద్యార్థి సంఘం శంకరపట్నం మండల శాఖ నూతన కమిటీని నియమించినట్లు బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ తెలిపారు. మండల శాఖ అధ్యక్షుడిగా రాయిని వెంకట్, ఉపాధ్యక్షులుగా గుర్రం సంతోష్, ఏనుగు అనిల్, ప్రధాన కార్యదర్శిగా దండు శ్రీనివాస్, కోశాధికారి, కార్యదర్శులును, అధికార ప్రతినిధులను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

22 నుంచి ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పోటీలు

గన్నేరువరం: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 నుంచి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 14 నుంచి 17 ఏళ్ల వయస్సు గల బాల బాలికలకు క్రీడా పోటీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి విభాగంలో ముగ్గురు మాత్రమే పాల్గొనాలని, అథ్లెటిక్స్ విభాగంలో ఐదుగురు పాల్గొనాలని పేర్కొన్నారు. జూనియర్ విభాగంలో 6, 7, 8 తరగతులకు చెందిన 1-1-2004 తర్వాత పుట్టినవారు, బాలురు 51 కేజీలు, బాలికలు 48 కిలోలు ఉండాలని పేర్కొన్నారు. సీనియర్ విభాగంలో 9, 10వ తరగతులకు చెందిన 1-1-2001 తర్వాత పుట్టినవారు అర్హులని పేర్కొన్నారు. ఇతర వివరాలకు గన్నేరువరం ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ఫొటో అతికించిన ధ్రువపత్రంపై గెజిటెడ్ సంతకం, ఆధార్ జిరాక్స్, జనన ధ్రువపత్రం తప్పనిసరిగా హెచ్ఎంచే అటెస్టేషన్ చేయించాలని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు తీసుకు రావాలని, ఎవరి భోజనం ఏర్పాట్లు వారే చేసుకోవాలని తెలిపారు.

పారువెల్ల పాఠశాలలో గోకులాష్టమి వేడుకలు



గోపికాకృష్ణుల వేషధారణలో విద్యార్థులు

గన్నేరువరం: మండలంలోని పారువెల్ల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గోపికా కృష్ణుల వేషధారణలతో పాఠశాలకు హాజరై సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మార్గం స్వామి, నగునూరి చుక్కయ్య, వరలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ సౌదరి మల్లేశం, ఉపసర్పంచ్ వనజ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

రెండు వ్యాధులకు ఒకటే టీకా..

● నేటి నుంచి మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్ ప్రారంభం

● కార్యక్రమాన్ని ప్రారంభించనున్న కలెక్టర్, ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలు మీజిల్స్, రూబెల్లా తట్టుకోనేందుకు రూపొందించిన వాక్సిన్‌ను ప్రభుత్వం ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలకు టీకా వేసే కార్యక్రమాన్ని నిర్వహించనున్నది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కరీంనగర్‌లోని ధన్గర్‌వాడీ పాఠశాలలో ప్రారంభిస్తారు.



● మీజిల్స్ అంటే...

మీజిల్స్(తట్టు) ప్రాణాంతక వ్యాధి. ఇది వైరస్ ద్వారా వ్యాపిస్తుంది. ఇది వైకల్యాన్ని కలిగిస్తుంది. చిన్నారుల అకాల మరణానికి కారణం అవుతుంది.

● లక్షణాలు...

ఇది చాలా వేగంగా వ్యాపించే వ్యాధి. అప్పటికే వ్యాధిగ్రస్తుడైన వ్యక్తి దగ్గినపుడు, తుమ్మినపుడు ఇతరులకు వ్యాపిస్తుంది. గులాబీ ఎరుపు రంగు మచ్చలు, ముఖం, శరీరం మీద దద్దుర్లు, విపరీతమైన జ్వరం, దగ్గు, జలుబు, కళ్లు ఎర్ర బారడం ఇవన్నీ మీజిల్స్ లక్షణాలు. 5 సంవత్సరాలలోపు పిల్లలకు ఇది ప్రాణాంతకమైన వ్యాధి. పెద్దల్లో (20 ఏళ్ల పైబడినవారు) విరేచనాలు, మెదడుకు ఇన్‌ఫెక్షన్, న్యూమోనియా సోకి చనిపోయే అవకాశం ఉంది. దీనికి స్పష్టమైన చికిత్స లేదు. మీజిల్స్ సోకిన వ్యక్తి పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలి. తగినన్ని ద్రవపదార్థాలు తీసుకోవాలి. జ్వరాన్ని అదుపులో పెట్టాలి. రెండు డోసుల విటమిన్ ఎ ఇవ్వాలి.

● రుబెల్లా..

ఇది పిల్లలపై తక్కువ ప్రభావాన్నే చూపుతుంది. దద్దుర్లు, తేలికపాటి జ్వరం, వికారం, కండ్ల కలక దీని లక్షణాలు. దీంతోపాటు చెవి వెనుక, మెడ భాగాల్లో శోషరస గ్రంథులు ఉబ్బుతాయి. పెద్దల్లో ముఖ్యంగా స్త్రీలలో ఆర్థరైటిస్, కీళ్లలో విపరీతమైన నొప్పులు వస్తాయి. ఈ వైరస్ బాలబాలికలు ఇద్దరికీ సోకుతుంది. దీనికి స్పష్టమైన చికిత్స లేదు. కేవలం వాక్సిన్ మాత్రమే నివారించగలదు.

● గర్భిణులపై తీవ్ర ప్రభావం..

గర్భిణులకు తొలి దశలోనే రుబెల్లా సోకితే అది పిండంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నవజాత శిశువుకు హాని కలిగిస్తుంది. దీన్నే కంజెనియల్ రుబెల్లా సిండ్రోం అంటారు. ఇది బహుళ లోపాలను కలిగిస్తుంది. ముఖ్యంగా కళ్ల(గ్లకోమా, శుక్లాలు-కాటరాక్ట్), చెవులు (వినికిడి లోపం)మెదడు(మెదడు లోపాలు-మైక్రోసెఫాలి, మానసిక వైకల్యం), గుండె దెబ్బతింటాయి. ఇవన్నీ జీవితకాలం పీడించే వైకల్యాలే. ఎప్పుడూ చికిత్స అవసరం అవుతుంటుంది. ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. వీటికోసం చాలా ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. రుబెల్లా సోకితే గర్భస్రావం, నిర్జీవ జననాలు సంభవిస్తాయి.

● వ్యాక్సిన్ లభించే ప్రదేశాలు:

మీజిల్స్-రుబెల్లా కార్యక్రమంలో భాగంగా ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా లభిస్తుంది. దీనిని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల్లో వేయించవచ్చు. ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల్లో టీకా వేయించవచ్చు. ఇప్పటికే చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించినా మళ్లీ వేయించవచ్చు. దీనివల్ల వారికి అదనపు రక్షణ లభిస్తుంది. ఏ టీకా వేసినా అప్పుడప్పుడు ఇబ్బంది కలుగుతుంది. కేవలం కొద్ది మంది పిల్లల్లో మాత్రమే ఆందోళన, వికారం కలగవచ్చు. దీనికి భయపడాల్సిన అవసరం లేదు. ఈ వ్యాక్సిన్ చాలా సురక్షితమైనది. 9 నెలల నుంచి 15ఏళ్ల మధ్య వయసు వారికి ఈ టీకా వేయించవచ్చు.

● వ్యాక్సిన్ వేసాక ఏదైనా ఇబ్బంది తలెత్తితే..

శిక్షణ పొందిన ఆరోగ్య కార్యకర్తలు మాత్రమే ఈ వ్యాక్సిన్‌ను వేస్తారు. పాఠశాలలైనా, ఔట్ రీచ్ పరిధిలోని సుదూర ప్రాంతాలైనా దగ్గరలోని ఆరోగ్యకేంద్రం ద్వారా తక్షణ వైద్య సహాయం అందే ఏర్పాట్లు చేశారు. విపరీతమైన జ్వరం, అపస్మారక స్థితిలో ఉన్నవారికి, మూర్ఛ ఉన్నవారికి ఇంకా ఏదైనా జబ్బుతో పరిస్థితి విషమంగా ఉన్నవారికి, ఆసుపత్రిలో అడ్మిట్ అయినవారికి, గతంలో మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ల ద్వారా అలర్జీలు వచ్చినవారికి వేయించవద్దు.

మోటార్ బెల్టులో చెయ్యి పడి వ్యక్తికి గాయాలు

హుజూరాబాద్: మండలంలోని పర్కాల్ క్రాస్ రోడ్ సమీపంలో గల ఓ మిల్లులో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు మోటార్ బెల్టులో చెయ్యి పడడంతో సమ్మయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. కాగా సమ్మయ్య జమ్మికుంట వాసిగా స్థానికులు తెలిపారు.

అభివృద్ధి.. ఆర్థిక భారం..

కరీంనగర్ టౌన్: స్మార్ట్‌సిటీ, శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ, మానేరు రివర్‌ఫ్రంట్, స్వచ్ఛ కరీంనగర్‌తో కరీంనగర్ అభివృద్ధి చెందుతోంది. ఇదే సమయంలో నగరవాసులపై యూజర్ చార్జీల భారం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. యూజర్ చార్జీలను దశలవారీగా అమలు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

● స్వచ్ఛ కరీంనగర్‌లో భాగమైనందుకు..

స్వచ్ఛ కరీంనగర్‌లో భాగంగా జీహెచ్‌ఎంసీ తరహాలో ఇక్కడ కూడా స్వచ్ఛ ఆటోలను ఏర్పాటు చేసి ప్రైవేట్ వ్యక్తుల ద్వారా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు నగరవాసుల నుంచి యూజర్ చార్జీలను వసూలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు.

● భూగర్భ డ్రైనేజీ ఉపయోగించినందుకు..

దశాబ్ద కాలం క్రితం ప్రారంభించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను రెండు, మూడు మాసాల్లో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం 25 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ నిధులతో దాదాపు 50 డివిజన్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైను, ఇన్‌స్పెక్షన్ ఛాంబర్ల నిర్మాణ పనులను పూర్తి చేశారు. ఇక్కడి నుంచి బొమ్మకల్‌లో నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ)కి అనుసంధానం చేసి ఇంటింటికి యూజీడీ కనెక్షన్ ఇస్తారు. యూజీడీని వినియోగించుకున్నందుకుగాను ప్రతి ఇంటి నుంచి నెలనెలా యూజర్ చార్జీలను వసూలు చేస్తారు.

● మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీరు పొందినందుకు..

మరోవైపు మిషన్ భగీరథ పథకంలో భాగంగా కరీంనగర్‌లోని 50 డివిజన్లలో మంచినీటి పైపులైను వేయడంతోపాటు శాతవాహన యూనివర్సిటీలో సంపు నిర్మాణంతో పాటు మరో రెండు రిజర్వాయర్లను నిర్మిస్తారు. వీటి ద్వారా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వడంతోపాటు 24/7 నల్లా నీటిని విడుదల చేస్తారు. ఇప్పటికే మహానగరాల్లో అమలు చేస్తున్నట్లుగా 24/7 నీరు అందిస్తే నల్లాలకు మీటర్లను బిగించి వాడుకున్న నీటికి యూజర్ చార్జీలుగా నల్లాబిల్లులను వసూలు చేస్తారు. నీటిని పొదుపుగా వాడుకునే కుటుంబాలకు నెలకు 100 రూపాయల వరకు మాత్రమే చార్జీ పడుతుంది. ఒకవేళ ఎక్కువ నీటిని వినియోగిస్తే మాత్రం కరెంటు బిల్లుల మాదిరిగా నల్లాబిల్లుల మోత మోగడం తప్పదు.

● పెయిడ్ పార్కింగ్..

స్మార్ట్‌సిటీలో భాగంగా పలుచోట్ల పెయిడ్ పార్కింగ్ స్థలాలను గుర్తించి, ఆయా స్థలాల్లో వాహనాలను పార్కు చేస్తే స్థలాన్ని వినియోగించుకునేందుకు యూజర్ చార్జీలను వసూలు చేస్తారు. ఇలా వసతులను మెరుగుపరిచేందుకు ప్రజలను భాగస్వాములను చేస్తూ యూజర్ చార్జీలను వసూలు చేయాల్సి ఉంటుందని అధికారులు అనధికారికంగా చెబుతున్నారు.

● ఆన్‌లైన్ సేవలకు..

సిటీజన్ చార్టర్ ప్రకారంగా బల్దియా సేవలన్నిటిని



ఆన్‌లైన్ చేసి ఏ సర్టిఫికెట్ కావాలన్నా యూజర్ చార్జీలు చెల్లించక తప్పదు. త్వరలో జీఐఎస్ సర్వే పూర్తి చేసి ఆస్తిపన్నుల్లో తప్పులను సవరిస్తే మెజార్టీ ఇంటి యజమానులపై పన్నులభారం భారీగానే పడనుంది.

● సుడా ఏర్పాటుతో ఖాళీ స్థలాల పన్ను..

శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (సుడా) ఏర్పాటుతో ఖాళీ స్థలాలపై (వెకెట్ ల్యాండ్ టాక్సు) ఖాళీ స్థలాల పన్నులను ముక్కుపిండి వసూలు చేస్తారు. పార్కులు, మార్కెట్లు, శ్మశానవాటికలను అభివృద్ధి చేస్తే అక్కడ కూడా యూజర్ చార్జీలు వసూలు చేస్తారు. స్మార్ట్‌సిటీతో పన్నుల భారం ఉండదని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నప్పటికి వచ్చే రెండు, మూడేళ్లలో కరీంనగర్ ప్రజలపై యూజర్ చార్జీల భారం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ మేరకు సౌకర్యాలు కూడా మెరుగుపడితే చార్జీల భారాన్ని ప్రజలు పట్టించుకోరనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వసతిగృహాలకు నాసిరకం సరుకులు సరఫరా

చర్యలు తీసుకోవాలి.. బీసీ యువజన అధ్యక్షుడు సిరిసెట్టి రాజేశ్

సుభాష్‌నగర్: జిల్లాలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కస్తూరిబా వసతిగృహాలకు నాసిరకం నిత్యావసర సరుకులు సరఫరా చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిసెట్టి రాజేశ్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం డీఆర్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లు టెండర్ల సమయంలో చూపించిన విధంగా నాణ్యమైన సరుకులు సరఫరా చేయడం లేదని, ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని ఆరోపించారు. మార్కెట్‌లో పలు ర



డీఆర్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న రాజేశ్

కాల పప్పులు, నూనెలు, చింతపండు, కారంపొడి వంటి వస్తువులు కల్తీ చేస్తున్నారని అన్నారు. పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో అవి బయటపడ్డాయని పేర్కొన్నారు. ఇలాంటి వస్తువులు ఆయా వసతిగృహాలకు సరఫరా అయ్యే ప్రమాదముందని, అలా జరిగితే విద్యార్థుల ఆరోగ్యాలు పాడవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడా కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని వాటిని పరిశీలించాల్సిన సంక్షేమాధికారులతోపాటు ఇతర అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సంక్షేమాధికారులు కాంట్రాక్టర్లతో ముక్కయ్యారని ఆరోపించారు. సంబంధిత శాఖ జిల్లా అధికారులు వెంటనే స్పందించి జిల్లాలోని అన్ని వసతి గృహాలను సందర్శించిని త్యావసర వస్తువులు నిబంధనల ప్రకారం నాణ్యతను పరిశీలించాలని కోరారు. అక్రమాలకు పాల్పడినట్లు యి తే ఆ కాంట్రాక్టర్ లై సెన్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాశ్, రాచమల్ల రాజు, జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేశ్, నాయకులు తిరుపతి, హరీష్, కిరణ్ ఉన్నారు

రూ.15.40 కోట్లతో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న మేయర్, పాల్గొన్న స్టాండింగ్ కమిటీ సభ్యులు, అధికారులు

కరీంనగర్ టౌన్: నగరపాలక సంస్థ సాధారణ నిధులు 15 కోట్ల 40 లక్షలతో 50 డివిజన్లలో అభివృద్ధి పనులు చేసేందుకు స్టాండింగ్ కమిటీ తీర్మానించింది. మూడు మాసాల నుంచి అప్పుడు, ఇప్పుడు అంటూ వాయిదాపడుతూ వచ్చిన స్టాండింగ్ కమిటీ తొలి సమావేశం బుధవారం ఎట్టకేలకు సమావేశమై 100 అంశాలతో కూడిన ఏజెండాపై సుదీర్ఘంగా చర్చించింది. మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో కమిషనర్ కె.శశాంక, స్టాండింగ్ కమిటీ సభ్యులు బోయినపల్లి రజనీదేవి, సాదవేని సుజాత, నలువాల రవీందర్‌పటేల్, యాదగిరి అపర్ణ, కర్రె లింగయ్య, అడిషనల్ కమిషనర్ ఎం.వెంకటేశం, కౌన్సిల్ సెక్రటరీ గౌతమ్‌రెడ్డి, ఎస్‌ఈ రవీందర్, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. వేసవిలో నిర్వహించాల్సిన సిల్ట్ టెండర్లలో జాప్యం జరిగినందున, ఇప్పుడు టెండర్లు నిర్వహించినా పెద్దగా ప్రయోజనం ముండదని, నిధులు దుర్వినియోగమవుతాయని, కోటి 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిల్ట్ టెండర్లను రద్దు చేయాలని సభ్యులు యాదగిరి అపర్ణతోపాటు మరో ఇద్దరు డిమాండ్ చేయడంతో సిల్ట్ టెండర్లను రద్దు చేశారు. స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన తర్వాత తొలి సమావేశంలోనే జనరల్ ఫండ్ నుంచి పెద్ద డివిజన్లకు 40 లక్షల చొప్పున, చిన్న డివిజన్లకు 20 లక్షల చొప్పున కేటాయించి అభివృద్ధి పనులను చేపట్టాలని కోరడంతో 27 డివిజన్లకు 40 లక్షల చొప్పున, 23 డివిజన్లకు 20 లక్షల చొప్పున నిధులను కేటాయించి, ఆ నిధులతో పనులను చేపట్టేందుకు పెట్టిన అంశాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. వెంటనే టెండర్లను నిర్వహించి పనులను వేగంగా పూర్తి చేయాలని సభ్యులు కోరారు.

2015 నుంచి ఇప్పటి వరకు నిర్వహించిన పలు సీటీఎస్‌లపై చర్చించిన సభ్యులు టెండర్లన్నిటికి ఆమోదముద్ర వేశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి స్వచ్ఛనగరంలో ప్రజలను భాగస్వాములు చేసే అంశంపై చర్చించారు.

మూడు మాసాల నుంచి సమావేశాన్ని ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇకపై తరచూ సమావేశాలను ఏర్పాటు చేయాలని, టేబుల్ ఏజెండా అంశాలను సమావేశ ఏజెండాలో చేర్చవద్దంటూ పలువురు సభ్యులు సూచించినట్లు తెలిసింది. టౌన్‌ప్లానింగ్ విభాగం ద్వారా డిబ్రీస్ సేకరణకు 13 మంది కార్మికులను కాంట్రాక్టు పద్ధతిపై తీసుకునేందుకు స్టాండింగ్ కమిటీ తీర్మానించింది.

ఇసుక అక్రమ రవాణాదారులపై పీడీయాక్టు అమలు చేస్తాం

కరీంనగర్ క్రైం : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీయాక్టులు అమలు చేస్తామని కరీంనగర్ రూరల్ ఏసీపీ వి తిరుపతి తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులుగా కొనసాగిన దాడుల్లో ఎలగందల్‌లో 427 లారీల, గన్నేరువరంలో 40 లారీల అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రెవెన్యూ, టీఎస్ ఎండీసీ అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత జనవరి నుంచి తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలో అసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న 316 ట్రాక్టర్లు, మూడు లారీలు, చొప్పదండి సర్కిల్‌లో 60 ట్రాక్టర్లు, నాలుగు టిప్పర్లు, కరీంనగర్ రూరల్ సర్కిల్‌లో 172 ట్రాక్టర్లు, 21 లారీలు, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 10 లారీలు, గన్నేరువరంలో 42 లారీలను పట్టుకుని రెవెన్యూ, టీఎస్ఎండీసీ అధికారుల సమక్షంలో సీజ్ చేసినట్లు తెలిపారు. టీఎస్ఎండీసీ అధికారులు ఇసుక అక్రమ రవాణాదారులకు 88.30 లక్షల జరిమానా విధించారని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై ఐపీసీ 379 కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

తరచూ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీయాక్టును అమలు చేస్తామన్నారు. కొందరు అక్రమ రవాణాదారులపై పీడీయాక్టును అమలు చేసేందుకు రంగం సిద్ధం చేశామని తెలిపారు.

జమ్మికుంటలో టాస్క్‌ఫోర్స్ దాడులు

● 600లీటర్ల పల్లి నూనె సీజ్ చేసిన అధికారులు ● రూ.10లక్షల విలువ చేసే కాలం చెల్లిన సరుకులు స్వాధీనం

● రూ.లక్ష విలువ చేసే గుట్కా ప్యాకెట్లు పట్టివేత

జమ్మికుంట: పట్టణంలో జరుగుతున్న కల్తీ దందాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. బచ్చు వీరుమల్లు ఆయిల్ మిల్లులో తనిఖీలు నిర్వహించిన అధికారులకు పల్లి నూనె తయారీలో పటిక ఉపయోగించడం చూసి కంగు తిన్నారు. బిల్ బుక్‌లు, పలు రికార్డులు పరిశీలించారు. పల్లి నూనె శాంపిల్స్ సేకరించి, సుమారు 600ల లీటర్ల నూనెను సీజ్ చేశారు. మిల్లు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. అనంతరం బొమ్మలగుడి సమీపంలోని గణేష్ ఫ్లోర్ మిల్లులో తనిఖీలు చేపట్టారు. 300ల కిలోల కారం, 20కిలోల పసుపులో కల్తీ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధాణకు వచ్చి స్వాధీనం చేసుకున్నారు. పాత అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని రెండు సంపత్ పాన్ షాపుల్లో దాడులు నిర్వహించి రూ.లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. పాత రైల్వే గేట్ సమీపంలోని మహేశ్వర కిరాణంలో 5క్వింటాళ్ల రేషన్ బియ్యం, 18లీటర్ల కిరోసిన్, రూ.5వేల విలువ గల గుట్కా ప్యాకెట్లు, మిర్యాలకారి రాజు అనే వ్యక్తి వద్ద 80 లీటర్ల కిరోసిన్ పట్టుకున్నారు. మండలంలోని రామన్నపల్లి గ్రామంలో కల్తీ ఆయిల్, క్యాన్సర్ కారక కెమికల్స్ ఉపయోగిస్తూ తినుబండరాలు తయారు చేస్తున్న పాండు కన్ఫెక్షనరి షాపులో తనిఖీలు చేపట్టి రూ.లక్ష విలువ చేసే సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని కొండి రమేష్‌కు చెందిన ఆర్ఎస్‌కే ఏజెన్సీపై దాడి చేశారు. కాలం చెల్లిన సరుకులు కొనుగోలు చేసి వాటిపై ఉన్న లేబుల్స్‌ను తొలగించి, తాను తయారు చేసుకున్న లేబుల్స్‌ను అంటించడం, కాలం చెల్లిన సరుకులను పెద్ద ఎత్తున నిల్వ చేయడం, వాటిని బయట షాపుల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. రూ.10లక్షల



ఆయిల్ మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

సరుకులను స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీలో పెద్దఎత్తున తీసుకువచ్చిన నకిలి అల్లంను షాపుల్లో విక్రయిస్తున్న సమాచారం అందుకున్న అధికారులు ట్రాలీతో సహా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అమృతశ్రీలు మాట్లాడుతూ జమ్మికుంటలో పెద్దఎత్తున కల్తీ దందా సాగుతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్ఎస్‌కె ఏజెన్సీస్‌లో పెద్దఎత్తున కాలం చెల్లిన సరుకులు లభ్యమైనట్లు తెలిపారు. వాటి అన్నింటిని దగ్ధం చేయనున్నట్లు తెలిపారు. బచ్చు వీరమల్లయ్య ఆయిల్ మిల్లులో పటిక ఉపయోగించి ఆయిల్ తయారు చేయడం దారుణమన్నారు. సేకరించిన శాంపిల్స్‌లను ల్యాబ్‌కు పంపిస్తామని, రిపోర్ట్ వచ్చిన వెంటనే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు కిరణ్, నాగరాజు, సిబ్బంది బండి రవి, తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక అధికారుల ఉత్తుత్తి తనిఖీలు

పట్టణంలోని టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీల్లో రూ. లక్ష విలువ చేసే గుట్కా ప్యాకెట్లు పట్టుబడడంతో స్థానిక అధికారుల తనిఖీలు ఏ మేర ఉన్నాయో తేటతెల్లం అవుతున్నాయి. కేవలం రెండు పాన్ షాపుల్లో దాడులు చేస్తేనే గుట్కా, అంబర్ లాంటి ప్యాకెట్లు ఇంత పెద్దఎత్తున పట్టుబడ్డాయంటే, మిగితా కొన్ని పాన్ షాపులు, హోల్‌సెల్ కిరాణ షాపుల్లో తనిఖీలు చేస్తే గుట్కాలు ఏ మేర పట్టుబడుతాయో తెలుస్తుందన్నారు.

శాతవాహన యూనివర్సిటీకి వైస్‌చాన్స్‌లర్‌ను నియమించాలి

రాష్ట్ర బీసీ యుజవన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెళ్లపల్లి రాజ్‌కుమార్ డిమాండ్

టవర్‌సర్కిల్: నగరంలోని శాతవాహన యూనివర్సిటీకి వెంటనే వైస్ చాన్స్‌లర్‌ను నియమించాలని రాష్ట్ర బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెళ్లపల్లి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడు సర్దార్ రణధీర్‌సింగ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగెళ్లపల్లి రాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీకి రెండు సంవత్సరాల నుంచి రెగ్యులర్ వైస్‌చాన్స్‌లర్ లేనందున పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, సకాలంలో పరీక్షల నిర్వహణ జరగడం లేదన్నారు. సకాలంలో పరీక్ష ఫలితాలు విడుదల చేయడం లేదని, శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని గత కళాశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదని, యూనివర్సిటీలో నూతన కోర్సులు ప్రవేశ పెట్టడంలో అధికారులు చొరవ చూపడం లేదన్నారు.

అదే విధంగా యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ చాన్స్‌లర్‌ను నియమించినట్లయితే యూనివర్సిటీలో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. రెగ్యులర్ చాన్స్‌లర్, పాలక మండలిని నియామకం వల్ల కళాశాలలు అభివృద్ధి చెందగలవన్నారు. 200 మంది ఉండాల్సిన బోధన సిబ్బంది రెగ్యులర్, అవుట్ సోర్సింగ్, దినసరి సిబ్బందితో కలిపి బోధనేతర సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 129 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని సిబ్బందిని భర్తీ చేయాలని, అదే విధంగా వైస్ చాన్స్‌లర్‌ను నియామకం చేయాలని బీసీ యువజన సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్, నగర ప్రధాన కార్యదర్శి అన్నారపు సాయికుమార్, నగర ఉపాధ్యక్షుడు హరిరామకృష్ణ, శివ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నం కేసులో జైలుశిక్ష

కరీంనగర్ లీగల్: అత్యాచారయత్నం కేసులో స్థానిక కోతిరాంపూర్‌కు చెందిన భల్లు వెంకటేశ్(30)కు రెండేళ్ల జైలుశిక్షతోపాటు 1500 రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కుషా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు... స్థానిక సుభాష్‌నగర్‌కు చెందిన యువతి(26) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నిషియన్‌గా విధులు నిర్వర్తిస్తుంది. 2016 ఆగస్టు 13 రోజున మధ్యాహ్నాం సదరు యువతి యదావిధిగా విధుల్లో ఉండగా స్థానిక కోతిరాంపూర్‌కు చెందిన భల్లు వెంకటేశ్(30) రూంలోకి చొరబడి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. యువతి కేకలు వేయగా రూం నుంచి పారిపోయాడు. ఈ విషయమై కరీంనగర్ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ చంద్రశేఖర్ నిందితుడు భల్లు వెంకటేశ్‌పై సెక్షన్లు 448, 342, 354 ఐపీసీ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేవీ వేణుగోపాల్‌రావు సాక్షులను విచారించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష, జరిమానా విధించారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని యువకుడి మృతి

యైటింక్లయిన్‌కాలనీ: టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి కాలనీలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మందల రాకేష్(24) అనే యువకుడు మృతిచెందాడు. పోస్టాఫీస్ ఏరియాలో తన స్నేహితులైన మాదాసు మల్లేష్, సార్ల నరేష్‌లతో కలసి ఒకే బైక్‌పై చిల్డ్రన్స్ పార్క్‌వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. ఈక్రమంలో బైక్ పక్కన చెత్తకుండీకి తగలడంతో రాకేష్ తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైంది. రాకేష్‌తో సహా బైక్‌పై ఉన్న మల్లేష్, నరేష్‌లకు స్వల్పగాయాలయ్యాయి.

సిబ్బంది గాయపడ్డవారిని గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాకేష్ పరిస్థితి విషమించడంతో కరీంనగర్ తరలించే క్రమంలో బసంత్‌నగర్ వద్ద మృతి చెందాడు.

గూడ్సు రైలు ఢీకొని 27 గొర్రెల మృతి

మెట్‌పల్లి: మండలంలోని చింతలపేట గ్రామశివారులో ఓ గూడ్సు రైలు ఢీకొని బుధవారం 27 గొర్రెలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన గాజన వేని ఎర్రమల్లయ్య అను వ్యక్తి ఎప్పటి మాదిరిగానే గొర్రెలను గ్రామ శివారులోకి మేతకు తీసుకెళ్లాడు. కరీంనగర్ నుంచి నిజామాబాద్ వై పునకు వెళుతున్న ఓ గూడ్సు రైలు చింతల పేట శివారులో పట్టాలు దాటుతున్న పలు గొర్రెల ను ప్రమాదవశాత్తు ఢీకొంది. సంఘటనలో 27 గొర్రెలు అక్కడి కక్కడే మృతిచెందాయి.

వీటి విలువ సుమారు రూ. 2 లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి పరిహారం ఇప్పించాలని బాధిత కాపరి ఎర్రమల్లయ్య కోరుతున్నాడు.



ఆంధ్రాబ్యాంక్ వద్ద నగదు చోరీ

- మహిళ చేతిలో నుంచి రూ. 18 వేలు అపహరణ

మెట్‌పల్లి: పట్టణంలోని ఖాదీ కాంప్లెక్స్‌లో గల ఆంధ్రాబ్యాంక్‌లో బుధవారం చోరీ ఘటన చోటు చేసుకోంది. ఓ మహిళ చేతిలో నుంచి చాకచక్యంగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు రూ. 18 వేల నగదును అపరహరించుకవెళ్లారు. మండలంలోని ఆరపేట గ్రామానికి చెందిన శ్రీరామ్ సమాఖ్య మహిళ మండలి సభ్యురాలైన శ్రీరామ కవిత లక్ష రూపాయలను ఖాతాలో జమచేయడాని కి ఆంధ్రాబ్యాంకుకు వచ్చింది. చేతిలో నగదుతో క్యూలో ఉన్న మహిళను గమనించిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమెతో మాటలు కలిపారు. డబ్బులు తక్కువగా ఉన్నాయని లెక్కించి ఇస్తామని ఆమెను నమ్మించారు. లెక్కపెట్టినట్లుగా నటిస్తూ రూ. 18వేలు చాకచక్యంగా అపహరించుకెవెళ్లారు. కౌంటర్ వద్దకు వెళ్లిన మహిళ నగదులో రూ. 18 వేలు తక్కువగా రావడంతో లబోదిబోమంది. సంఘటనపై మెట్‌పల్లిలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధిత మహిళ పేర్కొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



దొంగ అరెస్ట్‌ను చూపుతున్న సీఐ

రాయికల్: రాయికల్ మండలంలో పలు దొంగతనాలకు పాల్పడిన సయ్యద్‌అజామ్‌ను బుధవారం రాయికల్‌లో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల రూరల్ సీఐ శ్రీనివాస్‌చౌదరి తెలిపారు. రాయికల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్‌జిల్లాకు చెందిన సయ్యద్‌అజామ్‌రాయికల్ మండలంలో ఇటీవల రెండేళ్లలో చోరీకి పాల్పడ్డాడు. చోరీ చేసిన బంగారంను విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులకు సమాచారం రావడంతో రాయికల్‌లో పోలీసులు పట్టుకున్నారు. అతని వద్దనుంచి రెండున్నర తులాల బంగారం, ఒక ద్విచక్రవాహనంతోపాటు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ శివకృష్ణ, కానిస్టేబుల్ రాజేంధర్ తదితరులు ఉన్నారు.

ఆటో బోల్తా ఆరుగురికి గాయాలు

మానకొండూర్ : మండలంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులకు బుధవారం గాయాల య్యాయి. హుజురాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న ఆటో మానకొండూర్ సమీపంలో వరంగల్-రాయపట్నం ప్రధాన రహదారిపై సైకిల్‌ను తప్పించభోయి అదుపుతప్పి ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన కొండు స్వర్ణలత, కొండు స్వరూప, కొండు సూరవ్వ, వేగురుపల్లికి చెందిన పత్తెం రమేశ్, తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ముఖరం, సైదాపూర్ మండలం గుజ్జులపల్లికి చెందిన జెప్పలకు మారస్వామిలకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక హెడ్‌కానిస్టేబుల్ తిలక్ సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహనం ద్వారా కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

బోయినపల్లి : బోయినపల్లి మండలం నీలోజిపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో కూలీని ఇంటి నిర్మాణదారుడు కులం పేరుతో దూషించినట్లు వచ్చిన ఫిర్యాదుపై వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ బుధవారం విచారణ జరిపారు. నీలోజిపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో అనుముల బాలకిషన్ ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. అయితే నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన శివయ్య అనే వ్యక్తి బాలకిషన్‌తో ఇంటి రంగులను వేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇద్దరి మధ్య ఘర్షణ జరిగినట్లు శివయ్యను కులం పేరుతో బాలకిషన్ దూషించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు డీఎస్పీ విచారణ జరిపారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ మాధవి, ఎస్ఐ సురేందర్‌రెడ్డి ఉన్నారు.

గంజాయి పట్టివేత?

తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీ వద్ద బుధవారం రోజున ఇద్దరు వ్యక్తుల నుంచి నాలుగు కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి ఎల్ఎండీ పోలీస్ స్టేసన్‌కు తరలించినట్లు తెలిసింది. దీనిపై పోలీసులు అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

గాయాలు నిజమే...

● నేరెళ్ల బాధితుల కేసులో హైకోర్టు వ్యాఖ్య
● చికిత్స వివరాలు సమర్పించాలి
● రెండ వారాలకు కేసు వాయిదా



ఆసుపత్రిలో నేరెళ్ల బాధితుల పరామర్శిస్తున్న నాయకులు (ఫైల్)

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: నేరెళ్ల బాధితుల కేసును హైకోర్టు బుధవారం విచారించింది. బాధితులకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు అందించిన నివేదికను ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించింది. వైద్యుల నివేదికలో గాయాలు బాగా అయినట్లుగా వెల్లడి కావడం చర్చనీ యాంశమయింది. కోర్టు అందరికీ ఒకే చోట ఇంతగా గాయాలు ఎందుకయ్యాయని ప్రశ్నించినట్లు న్యాయవాదులు తెలిపారు. ఎస్ఐ రవీందర్‌ను ఇప్పటికే సస్పెండ్ చేశామని ప్రభుత్వం తరపు న్యాయవాది వివరించారు. దీనిపై స్పందించిన హైకోర్టు సస్పెండ్ చేసిన దానిపై పూర్తి వివరాలు ఇవ్వాలని కరీంనగర్ డీఐజీని ఆదేశించింది. డీఐజీని సుమోటోగా ఈ కేసులో చేర్చింది. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన పూర్తి మెడికల్ రిపోర్టును కూడా రెండు వారాల్లో ఇవ్వాలని కరీంనగర్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించింది. దీంతోపాటు కరీంనగర్ జైలులో వారెంట్ గాయాలకు సంబంధించిన పూర్తి రిపోర్టు ఇచ్చే విధంగా జైలర్‌కు ఆదేశాలు ఇచ్చింది. బాధితుల తరపు న్యాయవాది ఈ ఘటనలో ఎస్పీ విశ్వజిత్ కీలక సూత్రధారని వివరించగా పూర్తి నివేదికలు వచ్చిన తరువాత విచారణ జరుపుతామని హైకోర్టు తెలుపుతూ రెండు వారాలకు కేసును వాయిదా వేసింది.

నేరెళ్ల బాధితుల డిశ్చార్జి

వేములవాడ: వేములవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులు డిశ్చార్జి అయ్యారు. నేరెళ్ల ఘటనలో జైలుకు వెళ్లివచ్చిన ఎనిమిది మంది వేములవాడను వదిలిపెట్టి వెళ్లరాదని కోర్టు షరతు విధించడంతో ఈ నెల 2వ తేదీన వారు వేములవాడకు చేరుకున్నారు. వారిలో పెంట బాన య్య, కోల హరీష్, పసుల ఈశ్వర్, బత్తుల మహేశ్, గందం గోపాల్, చెప్యాల బాలరాజులు చికిత్స కోసం డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో చేరారు. బాధితుల పరిస్థితి కొంత మెరుగవడంతో బుధవారం వైద్యులు డిశ్చార్జి చేశారు. ఈ మేరకు వీరు బద్దిపోచమ్మ వీధిలోని ఓ ప్రైవేటు లాడ్జీలో ప్రస్తుతం ఆశ్రయం పొందారు.

కోర్టుల్లో నిఘా నేత్రం

కరీంనగర్ లీగల్: కోర్టుల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. కోర్టు లకు నిత్యం వివిధ రకాల కేసులలో ప్రజలు హాజ రవుతుంటారు. వారిలో పిక్‌పాకెట్ దొంగల నుంచి హత్య కేసుల్లో నిందితుల వరకు ఉంటారు. ఇలాంటి నేరస్తులపై నిఘాతోపాటు కోర్టుల్లో జరిగే విచారణ, కోర్టు సిబ్బంది గదుల్లో పనితీరుపై పర్యవేక్షణ నిమి త్తం కోర్టు ఆవరణ, కారిడార్, కోర్టు హాళ్లలో సీసీ కెమె రాల ఏర్పాటుకు హైకోర్టు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో సీసీ కెమెరాలు ఎన్ని అవసరమవుతాయి...? వాటికి సంబంధించి ఎంత డబ్బు అవసరమవుతుంది..? అనే విషయాలపై సీసీ కెమెరాలను సప్లై చేసే సంస్థల ద్వారా తెలుసుకుని వివరాలు పంపించాలని ఇటీవల హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా కోర్టులకు సంబంధిం చిన వివరాలను హైకోర్టుకు తెలియజేసినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి.

డిమాండ్ల సాధనకు సెర్ప్ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభం

సుభాష్‌నగర్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో పనిచేస్తున్న ఉద్యోగులు మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ల సాధన కోసం బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ సమ్మె చేస్తున్నట్లు పేర్కొన్నారు. అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు మండల స్థాయిలో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తామందరికి 4 వేల నుంచి 7 వేల రూపాయల జీతం ఇస్తున్నారని, చాలీ చాలని వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్నామని వాపోయారు. అందరికీ హెచ్‌ఆర్ పాలసీ కల్పించాలని, ఆరోగ్య భద్రత, బీమా, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అకౌంటెంట్లు, ఆపరేటర్లుకు 18,500 రూపాయలు, అటెండర్‌లకు 10,500 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన డిమాండ్లను సకాలంలో తీర్చకపోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్రవంతి, కోశాధికారి శివ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఉద్యోగులు వేముల కిశోర్, సామ్రాట్, యాకుబ్, కవిత, రమ్య, కృష్ణవేణి, చంద్రమోహన్, జ్యోతి, శ్రీదేవి, భాగ్య, అనిల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ వద్దని ధర్నాలు చేయండి..

● దేశమంతా ఫొటోలు చూడాలి ● సీఎం సార్‌కు వినబడాలంటే రోడ్డెక్కాలే..
● రైతులతో పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్



రైతులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: దయచేసి ఏమను కోవద్దు.... ఒకపని చేయండి ఇది వరకు కరెంట్ లేదని ధర్నా చేశారు.. ఇప్పుడు కరెంట్ వద్దని ధర్నాలు చేయండి. ఇది ఎవరో అన్న మాటలు కాదు పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారక రామారావు రైతులకు ఇచ్చిన సలహా ఇది.. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామంలో ఒక శుభకార్యానికి మంత్రి వచ్చారు. ఆ ఊరిలో ఉన్న రైతులందరూ మా ఊరికి మంత్రి వస్తుండు 24 గంటల కరెంట్‌తో బోరుబావుల్లో నీళ్లని కొందరు గుంజేయ్యవట్టిరి.. మంత్రికి చెప్పి కరెంట్ పాత లెక్కల ఇవ్వమని అడుగుదామని వచ్చిండ్రు, మంత్రికి రైతులు వినతిపత్రం ఇవ్వబోతే కాగితాలు వద్దంటూ రైతులతో కాసేపు సంభాషించారు. కరెంట్ వద్దని నా కోసం ధర్నాలు చేయాలని మంత్రి అనడంతో మేము రైతులం ధర్నాలు చేస్తామా సార్ అన్నారు. మంత్రి కేటీఆర్ కల్పించుకొని నేను జెప్పేది ఇనుండ్రి అని మూడేండ్ల కిందట కిరణ్‌కుమార్‌రెడ్డి కరెంట్ రాదని అన్నారు. ఇప్పుడు రైతులే వద్దనే కాడికి వచ్చింది. దేశమంతా ఇది సూడాలే. ఇది నీది నాది పంచాయతీ కాదు. దేశమంతా చూసి ఇదెక్కడి కథ ప్రభుత్వం కరెంట్ ఇస్తామంటే వీళ్లు వద్దనడం ఏమిటని అనుకోవాలే. ఒకప్పుడు రైతులు కరెంట్ సబ్‌స్టేషన్‌లు పగులగొట్టిండ్రు కరెంటు కావాలని, ఇవ్వాళ్ల కరెంట్ వద్దనే ఫొటోలు దేశమంతా రావాలే.... నా కోసమే దర్నా చేయాలని అన్నారు. మళ్లీ రైతులు వినతిపత్రం ఇవ్వబోయి ముఖ్యమంత్రికి చెప్పాలని కోరారు. కేటీఆర్ రైతులతో సీఎంకు ఇంతమంది వద్దన్నారని చెపుతా ఇగా కాగితాలతో నడవదు. ధర్నాలు చేయాలే. సీఎం సారు ఏమంటున్నాడంటే నాకు వినబడడం లేదు. నువ్వే అంటున్నావు అన్నారు. ఆయనకు వినబడాలంటే ఎక్కడోల్లు అక్కడ రోడ్డెత్తుకోవాలే అంటూనే ముఖ్యమంత్రికి చెపుతానని వెళుతుండగా రైతులు తెలంగాణ ఉద్యమం లెక్క కరెంట్ ఉద్యమమా సార్ అనడం కొసమెరుపు.

ఇంటికి చేరుకున్న ఒమన్ బాధితులు



హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఒమన్ బాధితులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ఒమన్ దేశంలోని పెట్రో గల్ఫ్ కంపెనీలో మోసపోయిన బాధితులు బుధవారం ఇంటికి చేరుకున్నారు. పెట్రో గల్ఫ్ కంపెనీ కార్మికులకు ఇవ్వాల్సిన గ్రాట్యూటీ ఇవ్వకపోగా, కార్మికులను వెళ్లగొట్టాలనే ఆలోచనతో మూడు, నాలుగు మాసాలుగా వేతనాలు ఇవ్వడం లేదు. దీంతో కార్మికులు చేతిలో డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. కంపెనీ యాజమాన్యంపై మస్కట్‌లోని లెబర్ కోర్టులో కార్మికులు కేసులు వేశారు. ఇండియన్ ఎంబసీ పేరిట పవర్ అఫ్ అటార్నీ ఇచ్చారు. దీంతో మొదటి విడతగా 50 మంది ఇంటిదారి పట్టగా, బుధవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. వారిని ప్రవాస మిత్ర నిర్వహకులు మంద భీంరెడ్డి, ఇండియన్ సోషల్ క్లబ్ సభ్యులు స్వాగతం పలికారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బకాయిలు రాబట్టేందుకు ప్రభుత్వం న్యాయ సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు అవకాశం ఉన్న చోట ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

ఇండియన్ సోషల్ క్లబ్ కన్వీనర్ గుండెటి గణేష్ బాధితులకు ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.వెయ్యి ఇవ్వడంతోపాటు ఒమన్‌లోని భారత రాయభారి ఇంద్రామణి పాండే స్పందించి ఉచితంగా ఫ్లైట్ టికెట్లను ఇచ్చినందుకు అభినందించారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.



మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘ కాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పించన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ


నాగుల మల్యాలలో నీరు లేక ఎండిపోయిన నాగుల చెరువు

కాలువల పునరుద్ధరణ

❑ ఐదు గ్రామాల చెరువులకు అందనున్న సాగు నీరు ❑ రూ. 40 లక్షలతో ప్రతిపాదనలు

కొత్తపల్లి: కరీంనగర్ ఉమ్మడి మండలంలో ఎక్కువగా ఎస్సారెస్పీ నీటిపైనే ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారు. నాగుల మల్యాల చెరువు నింపితే మిగతా చెరువులకు గొలుసు కట్టు ద్వారా నీరు వివిధ చెరువుల్లోకి వెళుతుంది. కొత్తపల్లి మండలం ఆచంపల్లి వద్ద కట్టిన వరద కాలువ ద్వారా నాగుల మల్యాల, కమాన్‌పూర్, కొండాపూర్, బద్దిపెల్లి, బావుపేట, కమాన్‌పూర్, ఎలగందుల గ్రామాల చెరువుల్లోకి నీరు రాకుండా పోయింది. ఈ గ్రామాల్లో చెరువుల కింద దాదాపు 1600 ఎకరాలు సాగు భూమి ఉంది. వర్షాలు కురిస్తే తప్ప పంటలు పండించే పరిస్థితి లేదు. ఇంత వర్షాకాలంలో కూడా ఈ గ్రామాల్లోని చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి. గంగాధర మండలం ఆచంపల్లి శివారులో వరద కాలువ నిర్మించడంతో ఎగువ ప్రాంతంలోని వర్షపు వరద నిలిచి పోయి ఆచంపల్లి కాట్రాయిని కుంట ఎండింది. ఈ కుంటపై ఆదార పడ్డ నాగులమల్యాల, కొండాపూర్, ఆసిఫ్‌నగర్, బద్దిపల్లి, కమాన్‌పూర్, ఎలగందుల, గొలుసుకట్టు చెరువులు కూడా ఎండిపోయాయి. దీంతో ఆయా చెరువుల ఆయకట్టు భూములు బీళ్లుగా మారాయి. నాగుల మల్యాల చెరువులోకి వరద కాలువ నుంచి నీటిని మళ్లించి ఆరు గ్రామాలను ఆదుకుందామన్న ప్రయత్నం ఫలించలేదు. 24లక్షలతో నిర్మించిన తూము నిరుపయోగంగా మారింది. దీంతో ఆరు గ్రామాల్లో సాగు, తాగు నీటి సమస్యలు తలెత్తాయి. ఈ సమస్యను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వరద కాలువ నుంచి నాగుల మల్యాల చెరువు వరకు కాలువ నిర్మించేందుకు ప్రణాళికలు తయారు చేశారు. 40 లక్షలతో తూము నిర్మాణం చేపట్టెందుకు ప్రణాళిక రూపొందించారు. ఆచంపల్లి శివారులోని వరద కాలువ నుంచి నాగుల మల్యాల చెరువులోకి నీటిని మళ్ళించెందుకు తూము నిర్మాణం చేపట్టనున్నారు. తూము నిర్మాణానికి ప్రభుత్వ పరిపాలన అనుమతులతోపాటు టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. 2.7కిలో మీటర్ల కాలువ నిర్మాణపనులు ప్రారంభమయ్యేలోపే తూము పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.


కమాన్‌పూర్‌లో నీరు లేక వెలవెల బోతున్న పెద్దచెరువు

యాసంగి వరకు నీరందిస్తాం

● ఎమ్మెల్యే గంగుల కమలాకర్



వచ్చే యాసంగి వరకు ఈ ఐదు గ్రామాలకు నీరందించి తీరుతాం. ఇప్పటికే ఆచంపల్లి నుంచి నాగుల మల్యాల వరకు నీటిని తెచ్చేందుకు ప్రతిపాదనలు కూడా పంపాం. వచ్చిన వెంటనే కాలువలను ఏర్పాటు చేస్తాం. మీటర్ వెడెల్పుతో కాలువ నిర్మాణం చేపట్టి దాదాపు రెండు వందల క్యూసెక్కు నీరువిడుల అవుతుంది. నాగుల మల్యాల, కొండాపూర్, బాబుపేట, బద్దిపెల్లి, కమాన్‌పూర్, ఎలగందుల చెరువులను ఎస్సారెస్పీ నీటితో నింపుతాం. కాలువ నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయి. నీటి మళ్లింపు పనులు చేపడుతాం.

ప్రోత్సాహమేది..?

○ పాఠశాలల క్రీడోత్సవాలకు కేటాయించని నిధులు
○ చేతులెత్తేసిన విద్యాశాఖ
○ దాతలు సహకరిస్తేనే ఎస్‌జీఎఫ్ క్రీడలు
○ లేకుంటే సెలెక్షన్స్‌తోనే సరి
○ అయోమయంలో మండల, జోన్ స్థాయి క్రీడా నిర్వాహకులు
○ ఉమ్మడి జిల్లాలో దయనీయ పరిస్థితిలో క్రీడలు


క్రీడలు అడుతున్న విద్యార్థులు (ఫైల్)

మంథని : క్రీడలకు ప్రాథమిక దశలోనే అడ్డంకులు ఏర్పడుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల మాటలు నీటిమీది రాతలేనని ఎస్‌జీఎఫ్ క్రీడలు నిరూపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేస్తుందని, క్రీడాకారులకు ప్రోత్సహించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని చెబుతున్నా హామీలుగానే మిగిలిపోతున్నాయి. శారీరకంగా, మానసికంగా విద్యార్థులు చురుకుగా ఉండటానికి మండల, జోన్ స్థాయిల్లో నిర్వహించాల్సిన క్రీడలకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం కరువైంది. ప్రతి సంవత్సరం ఆగస్టు చివరి వారం, సెప్టెంబర్ మొదటి వారంలో కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెంటిక్స్ పోటీల్లో అండర్-14, అండర్-17 విభాగాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) పోటీల నిర్వహణలో ఈయేడు అయోమయం నెలకొంది. మండల, జోన్ స్థాయిల్లో నిర్వహించే క్రీడోత్సవాలకు ప్రభుత్వ పరంగా ఎలాంటి నిధుల కేటాయింపు లేదని ఇప్పటికే జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు పాఠశాలల్లో 60 రోజుల పాటు కొనసాగుతున్న 3 ఆర్ ప్రోగాం మరో అడ్డంకిగా మారింది. నిధుల కేటాయింపు లేమి, 3 ఆర్ కార్యక్రమంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎస్‌జీఎఫ్ నిర్వహణ డోలాయమానంలో పడిపోయింది. ఆగస్టు చివరి వారంలో మండల, జోన్ స్థాయిల్లో ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాల నిర్వహణ కోసం ఓ వైపు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్న క్రమంలో ఈ సమస్యలు అడ్డంకిగా మారాయి. ఇప్పటికే వివిధ జోన్‌ల, మండల స్థాయి ఎస్‌జీఎఫ్ కార్యదర్శుల నియామకాన్ని విద్యా శాఖ పూర్తిచేసింది. మండల, జోన్ స్థాయిల్లో క్రీడోత్సవాల నిర్వహణ కోసం త్వరలో వారు ప్రణాళిక రూప కల్పన కోసం సమావేశం కాబోతున్నారు. అయితే ఇప్పటికే తాము మండల, జోన్ స్థాయిల్లో క్రీడా నిర్వహణ కోసం ఎలాంటి నిధులు కేటాయించలేమని డీఈవో కార్యాలయం నుంచి ఆయా జోన్, మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శులకు ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో కనీసం జోన్ స్థాయిలో క్రీడల నిర్వహణకు రూ. 5 వేలు కేటాయించారు. ప్రస్తుతం అదీ ఎత్తివేశారు. దీంతో రెండు స్థాయిల్లో దాతలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతోనే క్రీడోత్సవాల నిర్వహణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో క్రీడల నిర్వహణ కోసం నిర్వాహకులు దాతల కోసం గాలిస్తున్నారు. మరో వైపు ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం కొనసాగుతున్న 3ఆర్స్ (రీడ్, రైటింగ్ అండ్ అర్థమెటిక్స్) ప్రోగ్రాం ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలకు మరో అడ్డంకింగా మారింది. ఈ తరగతుల విద్యార్థులు 3ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని విడిచి పెట్టి క్రీడలకు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో 4 తరగతుల విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. మరోవైపు 10వ తరగతి విద్యార్థులకు చాలా విలువైన సమయం కావడంతో వారి భాగస్వామ్యం చాలా తక్కువగా ఉండే అవకాశం ఉంది. పరిస్థితి ఇలా ఉంటే అసలు క్రీడల్లో పాల్గొనే విద్యార్థులే ఉండరు. క్రీడోత్సవాలు జరిగే సమయంలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు 3 ఆర్స్ ప్రోగాం నుంచి మినహాయింపు ఇస్తే వారు క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంది. లేకుంటే ఎస్‌జీఎస్ క్రీడోత్సవాలు కేవలం పాఠశాలల్లో సెలక్షన్స్‌కు మాత్రమే ఉపయోగ పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాల నిర్వహణ సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు, నిర్వాహకులు కోరుతున్నారు.



క్రీడల నిర్వహణకు నిధులు కేటాయించాలి

● రాజమల్లయ్య, ఎస్‌జీఎఫ్, జోన్ కార్యదర్శి, మంథని



మండల, జోన్ స్థాయిల్లో క్రీడోత్సవాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా నిధులు కేటాయించాలి. అప్పుడే క్రీడలు విజయవంతం అవుతాయి. నిధులు కేటాయింపు ఉంటే ఏర్పాట్లు బాగా జరిగి ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనే అవకాశముంది. ఈయేడు నిధులు కేటాయింపు లేదని ఉత్తర్వులు రావడంతో కొంత నిరుత్సాహానికి గురయ్యాం. దీంతో క్రీడోత్సవాల నిర్వహణకు దాతలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటాం. నిధుల లేమీ, దాతలు సహకరించకుంటే కేవలం సెలెక్షన్స్‌తోనే సరిపెట్టుకుని అవకాశం ఉంది.

క్రీడల నిర్వహణ ఎంతో కష్టం

●దొమ్మటి రవి, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి, మంథని



మండల, జోన్ స్థాయిల్లో పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల క్రీడోత్సవాలు నిర్వహించడం కష్టంతో కూడుకున్న పని. వారం రోజులు పాటు అందరూ సమిష్టిగా సమన్వయంగా పని చేస్తేనే విజయవంతం అవుతాయి. మేమంతా విద్యార్థులు, క్రీడల కోసం కష్ట పడటానికి సిద్ధంగా ఉన్నా ప్రభుత్వ పరంగా నిధుల కేటాయింపు లేక పోవడం క్రీడల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతోంది. ఏటా దాతల సహకారం తీసుకుంటున్నాం. నిధుల కేటాయింపు కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి.

క్రికెట్ మైదానంలో శరత్ వర్మ



శరత్ వర్మ



గల్లీ నుంచి ఢిల్లీ దాక..

● క్రికెట్‌లో రాణిస్తున్న కల్లెడ యువకుడు ● జాతీయ స్థాయికి ఎంపిక కోసం శిక్షణ

జగిత్యాల రూరల్ : చిన్ననాటి నుంచి క్రికెట్ ఆడుతూ రాణించాలనే కోరిక నిజం చేసుకున్నాడు. పట్టుదలతో శిక్షణ పొంది జాతీయస్థాయికి ఎదిగాడు. జగిత్యాల మండలం కల్లెడకు చెందిన శరత్‌వర్మ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. శరత్‌వర్మ తొమ్మిదవ తరగతి చదువుతున్న సమయంలో తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందింది. ఇంటర్ చదువుతుండగా తండ్రి గడికొప్పుల లక్ష్మీపోచయ్య కూడా మృతి చెందాడు. అయిన వారిని కోల్పోయిన శరత్‌వర్మ బంధువుల సహాయంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందుతూ చెన్నై హెచ్‌సీఏలో జరిగిన లీగ్స్‌లో రెండు సార్లు, ఇతర చోట్ల పలు మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్‌లోని లాసోట్‌లో ఇండియన్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్19 ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ టోర్నమెంట్‌లో స్థానం సాధించాడు. మొత్తం మూడు మ్యాచ్‌లు ఆడి 216స్ట్రయిక్ రేట్‌తో ప్రతిభ కనబర్చాడు. కీపర్‌గా, బ్యాట్స్‌మన్‌గా రాణిస్తున్న శరత్‌వర్మ బ్యాటింగ్‌లో యావరేజ్ పరుగులు 50 శాతం, కీపింగ్‌లో క్యాచ్‌లు 80 శాతం యావరేజ్‌లో ఉన్నాడు. తన బంధువుల ప్రోత్సాహంతో జాతీయస్థాయి వరకు ఎదిగానని భవిష్యత్‌లో మరింత పట్టుదలతో ఆడి జాతీయ స్థాయి రంజీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడటమే తన ముందున్న లక్ష్యమని శరత్‌వర్మ పేర్కొంటున్నాడు.

శరత్‌వర్మ క్రికెట్ ప్రస్థానం..

2011 హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో చేరాడు. 5 సంవత్సరాలు శిక్షణ తీసుకున్నాడు. 2013 సంవత్సరంలో రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టులో పాల్గొన్నాడు. 2014-15 సంవత్సరంలో జాతీయస్థాయి క్రికెట్ జట్టులో ప్రయత్నించి విఫలమయ్యాడు. 2016లో జాతీయస్థాయి క్రికెట్‌లో చోటు సాధించాడు. 2016 రాజస్థాన్‌లోని లాసోట్‌లో జరిగిన క్రికెట్‌మ్యాచ్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయస్థాయి లో ఆడాడు. 2017 ఆల్ ఇండియా చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో పాల్గొన్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని వీవీఎస్ లక్ష్మణ్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. జాతీయస్థాయి రంజీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని శరత్ వర్మ పేర్కొంటున్నాడు.


బ్యాటింగ్‌లో మెళకువలు నేర్చుకుంటున్న శరత్ వర్మ

బోసిపోయిన వరదకాలువ

●ప్రశ్నార్ధకంగా మారిన సాగు ● నీటి కోసం ఎదురుచూపు


బోసిపోయిన వరద కాలువ

బోయినపల్లి : వరదకాలువను నమ్ముకొని సాగు చేసిన పంటల పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారింది. నెలరోజులుగా వర్షాలు లేకపోవడంతో పోసిన వరినార్లు ముదిరిపోయే దశకు వచ్చాయి. దీంతో రైతన్నల పరిస్థితి దయనీయంగా మారింది. శ్రీరాంసాగర్ మిగులు జలాలతో బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం 122 కిలోమీటర్ల వరద కాలువ ను తవ్వింది. ఎస్సారెస్పీ సమృద్ధిగా నిండినప్పుడు మిగులు జలాలు వరద కాలువ ద్వారా వచ్చి మిడ్‌మానేరులోకి చేరుతాయి. వరద కాలువ నిర్మాణం పూర్తయి పదేళ్లు అయ్యింది. అయితే మిడ్‌మానేరు డ్యాం మొన్నటి వరకు పూర్తి కాకపోవడంతో ఎస్సారెస్పీ పూర్తిస్థాయిలో నిండిన సందర్భాల్లో వరద కాలువ ద్వారా నీటిని కరీంనగర్ ఎల్‌ఎమ్‌డీ ప్రాజెక్టుకు తరలించారు. వరద కాలువలో సమృద్ధిగా నీరు పారుతున్న సందర్భాలలో కాలువ మొదటి నుంచి చివరి వరకు 122 కిలోమీటర్ల పొడవున రైతన్నలు వరి పొలాలు, పత్తి పంటలను సాగుచేస్తూ వస్తున్నారు. గత ఏడాది కూడా వరద కాలువ ద్వారా రైతులు రెండు పంటలను సాగుచేశారు. బోయినపల్లి మండలంలోని విలాసాగర్, రత్నంపేట, జగ్గారావుపల్లి, మర్లపేట, దేశాయిపల్లి, రాజన్నపేట గ్రామాల రైతులు వరదకాలువపై ఆధారపడి పంటలను సాగు చేస్తున్నా రు. ఈ ఖరీఫ్‌లో కూడా 500 ఎకరాల వరిపొలాలను సాగు చేసేందుకు నాట్లు పోశారు. అయితే మిడ్‌మానేరులో 10 టటీఎంసీల నీటి నిల్వకు పనులు పూర్తయినా ఎస్సారెస్పీ ఎగువభాగాన వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టు డెడ్‌స్టోరేజీకి చేరుకుంది. వరదకాలువకు నీరు విడుదల చేసే అవకాశం లేకపోవడంతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. కొంత మంది రైతులు వర్షాలు కురుస్తాయని నమ్మకం తో వరినాట్లు కూడా వేశారు. నెలరోజులుగా వర్షం కురవకపోవడంతో రైతన్నలు వేసిన వరిపొలాలు ఎండిపోతున్నాయి. మరికొంత మంది రైతులు వరద కాలువలో చిన్నచిన్న బావులను తవ్వుతూ నీటి కోసం భగీరథ ప్రయత్నం చేస్తున్నారు.


ముదిరిన వరినారు

వరద నీటి కోసం ఎదురుచూపు

● రంగి తిరుపతి యాదవ్, రత్నంపేట, రైతు



వరద కాలువ నీటి కోసం రైతులమంతా ఎదురుచూస్తున్నాం. గత ఏడాది రెండు పంటలు పండించాం. ఈ ఏడాది కూడా వరద కాలువ వస్తుందనే ఆశతో ఏడు ఎకరాల పొలాన్ని సాగు చేశాం. కాలువలో చుక్క నీరు లేకుండా అడుగంటిపోవడంతో సాగు చేసిన పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.

నార్లు ముదిరిపోయాయి

● సురేందర్, విలాసాగర్, రైతు



వరద కాలువ మీద ఆధారపడి ఏడేళ్లుగా పంటలను సాగు చేస్తున్నాం. ఈ ఏడాది కూడా ఎస్సారెస్పీ ద్వారా నీరు వస్తుందనే నమ్మకంతో 8 ఎకరాల పొలాన్ని సాగు చేసేందుకు నారు పోశాం. పోసిన నారు 45 రోజులు దాటినా వరద కాలువలో నీరు రాకపోవడంతో నార్లు ముదిరిపోయాయి. ఈ ఖరీఫ్‌లో తాము తీవ్రంగా నష్టపోయాం.

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!
వెంగళప్ప : అవును
టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.
వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.
టీచర్ : మరి!
వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?



10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

చుక్కలు కలపండి



టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

HIT.. SUPERHIT.. నేడే చూడండి



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPP MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

MULTIPLEX KVK 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN GPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

HVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC CINEMAS కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:

	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
జగదాంబ - ఘట్‌కేసర్	విమల్ - బాలానగర్
కృష్ణ సినిమా - నాగారం	శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ	లక్ష్మి కళామందిర్ - అల్వాల్
సెలక్ట్ - మచ్చబొల్లారం	కృష్ణ సినిమా - అలియాబాద్
జ్యోతి - ఐడిఎ బొల్లారం	ముకుంద్ - మేడ్చల్

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

HVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

